తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
05 ఆగష్టు 2026
పేజీలు : 8



# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 4 (జనం సాక్షి )** జిల్లాలో కొనసాగుతున్న భారీ వర్షాల పరిస్థితుల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని వర్షాల పరిస్థితి, చెరువులు, వాగులు, రహదారులు, వంతెనలు, పాత భవనాలు, లోతట్టు ప్రాంతాల పరిస్థితిని సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చెరువులు, వాగులు, కాలువలు, నీటి ప్రవాహాల వద్దకు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లరాదని సూచించారు. ముఖ్యంగా యువత, పిల్లలు సెల్ఫీలు తీసుకోవడం, ఈత కొట్టడం లేదా ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిని దాటేందుకు ప్రయత్నించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అప్రమత్తంగా ఉంచి, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా పర్యవేక్షించాలని కోరారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న లింగంపేట మండలం లింగంపల్లి గ్రామ సమీపంలోని కేకేవై రహదారిపై కిలోమీటర్ 121/2-4 వద్ద చేపట్టిన పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖలు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడంతో ఆ మార్గంలో రాకపోకలు పునరుద్ధరించబడినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని చెరువుల కట్టలు, వంతెనలు, కల్వర్టులు, రహదారులు, పాత భవనాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా ప్రమాదకర పరిస్థితులు తలెత్తిన వెంటనే రక్షణ చర్యలు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువు పూర్తిస్థాయిలో నిండి పొంగిపొర్లుతున్నందున, చెరువు పరివాహక ప్రాంతాలతో పాటు జీఆర్ కాలనీ ప్రజలు మరియు సమీప వార్డుల నివాసితులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అవసరం లేకుండా చెరువు పరిసర ప్రాంతాలకు వెళ్లవద్దని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

జిల్లాలో వర్షాల కారణంగా జరిగిన నష్టాలను కూడా సమీక్షించారు. ఇప్పటివరకు మొత్తం 171 గృహాలు దెబ్బతినగా, వాటిలో 167 గృహాలు పాక్షికంగా, 4 గృహాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అదేవిధంగా 4 చెరువులు దెబ్బతినగా, 32 రహదారులు వివిధ ప్రాంతాల్లో దెబ్బతిన్నట్లు అధికారులు నివేదించారు. నష్టపరిహార అంచనా, పునరుద్ధరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, డిప్యూటీ శిక్షణ కలెక్టర్ రవితేజ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, ఆర్ అండ్ బి ఈఈ రమేష్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తల్లి పాలలోనే పూర్తి పోషకాలు

**డెలివరీ అయిన గంటలో తల్లి వద్దకు బిడ్డను చేర్చాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రి లో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు**



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 04 (జనంసాక్షి);** తల్లి పాలలోనే బిడ్డకు కావలసిన అన్ని పోషకాలు ఉంటాయని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను ఆగస్టు 01 నుంచి 07 వ తేదీ వరకు కొనసాగుతుండగా, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో మంగళవారం బాలింతలకు నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల నర్సింగ్ కళాశాల విద్యార్థులు తల్లి పాల ప్రాముఖ్యత, పాలు ఇచ్చే విధానం, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం, పలు అనుమానాలు, అపోహలను వీడేలా నాటిక ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం పలువురు బాలింతలకు జిల్లా కలెక్టర్ పండ్లను పంపిణీ చేశారు. తల్లి పాల వారోత్సవాల సందర్భంగా రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన తర్వాత తల్లి వద్దకు చేర్చాలని తెలిపారు. తల్లి పాలు ఇవ్వడంతో బాలింతకు అలాగే బిడ్డ ఆరోగ్యానికి మేలు చేస్తుందని వివరించారు. డెలివరీ అయిన మొదటి గంటలోనే బిడ్డకు పాలు ఇవ్వాలని సూచించారు. మొదటి ఆరు నెలలు బిడ్డకు తల్లి పాలే ఇవ్వాలని స్పష్టం చేశారు. పాలు పిల్లల ఎదుగుదల, బరువు పెరిగేందుకు ఉపయోగప డుతాయని తెలిపారు. దీంతో బాలింతలు కొన్ని రకాల క్యాన్సర్ల నుంచి రక్షణ పొందవచ్చుని పేర్కొన్నారు. వైద్యుల సూచన మేరకు బాలింతలు ఆహారం తీసుకోవాలని తెలిపారు. బాలింతలు పోషకాహారం, డ్రై ఫ్రూట్, తినాలని సూచించారు. పుట్టిన బిడ్డకు పాలు ఎలా ఇవ్వాలో శిక్షణ ఇవ్వాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. తల్లిపాల వారోత్సవాలు జిల్లావ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని సూచించారు. ఆశ వర్కర్లు తమ పరిధిలోని బాలింతలను కలిసి, ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం, పాలు ఇవ్వడం మందులు క్రమం తప్పకుండా తీసుకోవడంపై అవగాహన కల్పిస్తూ అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ఏంజెలాట్లీడ్, జీజీహెచ్ సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ మహేష్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, వార్డు కౌన్సిలర్ నీరజ, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టరేట్ ఆర్చి ఆకర్షణీయంగా నిర్మించాలి

**ప్రధాన గేటు పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దాలి**

**అభివృద్ధి పనులు వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 4 (జనంసాక్షి)** నూతన కలెక్టరేట్‌లో నిర్మిస్తున్న ఆర్చి ఆకర్షణీయంగా, నాణ్యతతో, జిల్లాకు గుర్తింపుగా ఉండేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నూతన కలెక్టరేట్ వద్ద నిర్మాణంలో ఉన్న ఆర్చి పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్చి నుంచి ప్రధాన రహదారి వరకు ఉన్న పరిసరాలను సుందరంగా అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రధాన గేటు నిర్మాణంతో పాటు రహదారి, ల్యాండ్‌స్కేపింగ్, పచ్చదనం, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి నిర్మాణ పనిలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, కలెక్టరేట్‌కు వచ్చే ప్రతి ఒక్కరిని ఆకట్టుకునే విధంగా ఆర్చి నిర్మాణం ఉండాలని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను సమన్వయంతో నిర్వహిస్తూ, కలెక్టరేట్ పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి స్వామి, ఆర్ అండ్ బి ఈఈ కుమారస్వామి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మిడ్ మానేరు జలాశయానికి కొనసాగుతున్న వరద ప్రవాహం



**బోయినపల్లి, ఆగస్టు 04 (జనంసాక్షి)** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల ప్రభావంతో మిడ్ మానేరు జలాశయానికి వరద ప్రవాహం కొనసాగు తోంది. మంగళవారం సాయంత్రం 6 గంటల నాటికి జలాశయంలో 312.61 మీటర్ల నీటిమట్టం నమోదైంది. పూర్తి స్థాయి 318 మీటర్లు కాగా, ప్రస్తుతం 15.689 టీఎంసీల నీటి నిల్వ ఉంది. జలాశయం మొత్తం సామర్థ్యం 27.55 టీఎంసీలు. జలాశయంలోకి మొత్తం 18,645 క్యూసెక్కుల నీరు చేరుతోంది. ఇందులో ఎగువ మానేరు (ఎస్‌వైపీ?జీపీహెచ్) నుంచి 12,600 క్యూసెక్కులు, మానేరు, ములవాగు, ఎఫ్‌ఎఫ్‌సీ ఇన్‌లెట్ల ద్వారా 6,045 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. ఎస్‌ఆర్‌ఎస్‌పీ నుంచి ఎలాంటి ప్రవాహం లేదు.

జలాశయం నుంచి మొత్తం 127 క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేస్తున్నారు. ఇందులో ఆవిరి, ఇతర అవసరాల కోసం స్వల్పంగా నీటిని వదులుతున్నారు. ప్రస్తుతం స్పిల్‌వే గేట్లు, రెగ్యులేటర్ గేట్లు ఏవీ తెరవలేదనీ అధికారులు తెలిపారు.

## గర్భిణీ అయిన ప్రతి మహిళా అంగన్ వాడి కేంద్రంలో పేరు నమోదు చేసుకోవాలి



**రాయికల్ ఆగస్టు4(జనంసాక్షి):** రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామం లోని అంగ న్వాడి రెండవ సెం టర్లో ఆగస్టు 1 నుండి7వరకు ఈవారోత్సవాలు జరుగు తాయని ఆమె తెలిపారు .ఈ సంద ర్భంగా నాలుగవ రోజున చిన్నారులకు అన్న ప్రసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ గర్భిణీ అయిన ప్రతి మహిళా అంగన్ వాడి కేంద్రంలో పేరు నమోదు చేసుకొవలని ఆమె కోరారు. అదే విధంగా అంగన్ వాడి కేంద్రంలో లభించే అన్ని సౌకర్యాలు ఉపయోగించికొని అంగన్ వాడి టీచర్ చెప్పే ఆరోగ్య సూత్రాలు తూచా తప్పకుండా పాటించినపుడే తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ మేఘమాల, ఆశా వర్కర్స్ సుజాత, గర్భిణీలు బాలింతలు పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

## ధావన్ పెళ్లి లో సర్పంచ్ మాలవత్ ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామసభ

**రాయికల్ ఆగస్టు 4 (జనం సాక్షి ):**రాయికల్ మండలంలోని ధావన్ పెళ్లి గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ మాలవత్ ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారంపై చర్చించారు. గ్రామంలో చేపట్టాల్సిన సిసి రోడ్ల



నిర్మాణం, మురికి కాలువల పూడికతీత, తాగునీటి, గృహజ్యోతి, సరఫరా మరియు వీధి దీపాల నిర్వహణ వంటి పలు అంశాలపై గ్రామస్థులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాలవత్ ప్రసాద్ మాట్లాడుతూ.. వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్రామసభలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రాజి రెడ్డి మరియు స్థానిక ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## రాయికల్ లో ఎమ్మెల్యే పరామర్శ



**రాయికల్ ఆగస్టు 4 (జనం సాక్షి):**రాయికల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ లు మ్యాకల కాంతారావు,మ్యాకల రమేష్ ల సోదరుడు మ్యాకల గంగాధర్ మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్ మంగళవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరి వెంట సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు,పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్, సర్పంచ్ బెజ్జంకి మోహన్,నాయకులు గంద్ర అచ్యుతరావు,గన్నే రాజారెడ్డి,సుదవేణి మురళి,సింగని రమేష్,మహేందర్ బాబు,తంగేళ్ల రమేష్,మొఖిద్,తిరుపతి గౌడ్,నిమ్మల శేఖర్,విజయ్, తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల ఇబ్బందులకు వెంటనే పరిష్కారం

**నిల్వ నీటిని తొలగించిన చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్**



**కామారెడ్డి, జిల్లా ప్రతినిధిఆగస్టు4(జనం సాక్షి)**కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని డ్రైవర్స్ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వర్షపు నీరు నిల్వ ఉండటంతో విద్యార్థులు పాఠశాలకు రాక పోకలు సాగిం చడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పాఠశాల ఆవరణ మొత్తం నీటితో నిండిపోవడంతో విద్యార్థుల భద్రతతో పాటు బోధన



కార్యక్రమాలపై కూడా ప్రభావం పడింది. ఈ విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ వెంటనే స్పందించి మున్సిపల్ జేసీబీని అక్కడికి పంపించినిల్వనీటిని తొలగించే చర్యలు చేపట్టారు. దీంతో పాఠశాల ఆవరణ సాధారణ స్థితికి చేరుకోగా విద్యార్థులు ,ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. సమస్యను తక్షణమే పరిష్కరించినందుకు విద్యార్థులు మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కళ్లెం సావిత్రి సత్యం, తాటి లావణ్య ప్రసాద్, వాజీద్, సిద్ధిఖ్, మున్సిపల్ డీఈ హన్మంతరావు, , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతంలో యువత ముందుండాలి



**సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి**

**జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్**

**రాయికల్ ఆగస్టు 4 (జనం సాక్షి:)**కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో యువత కీలక పాత్ర పోషించాలని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలో పట్టణ ,మండల యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ యువతకి అవకాశాలు కల్పిస్తుందని కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అర్హులైన వారికి చేరేలా అవగాహన కల్పించాలని అన్నారు. రాజకీయాల్లో యువత చురుకైన పాత్ర పోషించాలని ప్రతి యువకుడు ప్రజాసేవ లక్ష్యంగా రాజకీ యాల్లోకి రావాలని సూచించారు. యువత తమ ప్రతిభ,సేవా దృక్పథం, నిబద్ధతతో ప్రజలకు చేరువై పార్టీ సిద్ధాం తాలను విస్తృతంగా తీసుకెళ్లాలని సూచిం చారు. ప్రజా సమస్యల పరిషా ్కరంలో భాగస్వా ములు కావడంతో పాటు సామాజిక సేవలో ముందుండాలని కోరారు . దేశాభివృద్ధి, రాష్ట్ర ప్రగతిలో యువశక్తి కీలకమని పార్టీ బలోపే తానికి యువత ముందుండి పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ యువతకు సముచిత ప్రాధాన్యతతో పాటు నాయకత్వ అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. రానున్న ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల్లో యువత చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ బలుస సాయి,అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ కర్నె భూమా రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల శివ,రాయికల్ పట్టణ యూత్ నాయకులు అల్లె పురుషోత్తం,అనుమల్ల చింటూ,కాశిరెడ్డి సంజీవ్, మోర చైతన్య,గుండేటి రూపేష్,నరంశెట్టి మనోజ్,గట్టు బంటు,సింగని వరుణ్,శ్రీరాముల సాయి, పడిగెల నరసింహ,కొత్తపెల్లి అరవింద్, శివ, శ్రీకాంత్, సాయి, హరీష్,జలపతి ,మధు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఘనంగా ఆషాఢమాస బోనాల ఉత్సవాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 4 జనం సాక్షి** )ఆషాఢమాస బోనాల పండుగ సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని నల్ల పోచమ్మ ఆలయంలో బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు, బాన్సువాడ నియో జకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి ఆరే కటిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పాల్గొని, స్వయంగా బోనం ఎత్తుకుని పోచమ్మ తల్లికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు కూడా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆశీ ర్వాదాలు పొందారు .బోనాల వేడుకల్లో బాన్సువాడ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి కాసుల విజయ, పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆరే కటిక సంఘం సభ్యులు, అలాగే పెద్ద సంఖ్యలో అమ్మవారి భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, సంప్రదాయ బోనాలు, డప్పు వాయిద్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల నడుమ ఉత్సవాలు వైభవంగా జరిగాయి.

## మృతి చెందిన తోటి కళాకారుడికి నివాళులర్పించిన

**తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక కళాకారులు**



**వీణవంక ఆగస్టు 5 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన సీనియర్ కళాకారుడు వేముల పోచమల్లు (70)సోమవారం రోజున రాత్రి మృతి చెందాడు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక కళాకారులు కనపర్తికి చేరుకొని మంగళవారం రోజున భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనమైన నివాళు లర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతిని తెలియజేసినారు. అనంతరం మృతి చెందిన కారణాలు అడిగి తెలుసు కున్నారు. కళాకారులు గోనెల సమ్మన్న, నర్సింగోజు రవీంద్రచారి, పంజాల శ్రీదర్ గౌడు, మాట్లాడుతూ పోచమల్లు తన జీవితాన్ని కళలకు అంకితం చేశారని పౌరాణిక,యక్షగాన, సాంఘిక నాటికలు, చిరుతల రామా యణ కళా ప్రదర్శనలతో తనవంతుగా కళలను కాపాడి,కళారంగానికి ఎనలేని సేవలు అందించినారని, వారిని స్మరించు కున్నారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సాంస్కృతిక జమ్మికుంట ౦ండల అధ్యక్షులు ముత్యాల హుస్సేన్ నాయి ,కళాకారులు దాసరి కొమురెల్లి, కనపర్తి గ్రామ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో ఘనంగా అన్నప్రాసన కార్యక్రమం



**రుద్రంగి ఆగస్టు 4 (జనం సాక్షి)**తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రుద్రంగి మండల కేంద్రంలోని పలు అంగన్వాడీ కేంద్రాలలో అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గైడ్ గుట్ట తండా,రుద్రంగి 1, 3, 4, 5, 6, మానాల 3, రూప్ల తండా, చింతామణి తండా,వీరుని తండా, గువ్వల గొండి తండా అంగన్వాడీ కేంద్రాలలో అర్హులైన చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గైడ్ గుట్ట తండా అంగన్వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత హాజరై చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యత, పిల్లలకు అందించాల్సిన పోషకాహారం గురించి తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంజుల మంజుల, రజిత, నిర్మల, గంగామణి, సువర్ణ తదితరులు మరియు ఆయా గ్రామాలకు చెందిన తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## మూడు పార్టీల మధ్య మాటల యుద్ధం



**ముస్తాబాద్ ఆగస్టు 4 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక మేజర్ గ్రామపంచాయతీ భవనానికి పాలకవర్గం వైట్ కలర్ వేయాలని దతీర్మానం చేయడంతో వైట్ కలర్ వేసి గ్రామపంచాయతీ కార్యాలయానికి కాషాయ రంగు పూసింది ఎవరు. మూడు పార్టీల మధ్య రగులుతున్న పోరు. రెండు రోజుల నుండి నిరసనలు గ్రామపంచాయతీ భవనానికి రంగులు వేస్తూ అంటున్నారు. ఉద్రిక్త పరిస్థితులను పసిగట్టిన పోలీసులు రంగంలోని దిగిన రూలర్ సిఐ నాగేశ్వర రావు కాంగ్రెస్ , బిజెపి పార్టీ నాయకులతో మాట్లాడి మెప్పించడం జరిగింది. నిరసన కార్యక్రమాన్ని శాంతింప చేయడం జరిగింది . ఎంపీడీవో లచ్చులు అధ్వర్యంలో లేబర్ తో వైట్ కలర్ వేయించారు. అప్పుడు ఇరు పార్టీల వారు శాంతింప చేసి విరమించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జ్యోతి, పోలీస్ సిబ్బంది, మండల పరిషత్ అధికారి లచ్చులు, ఎంపీఓ వహీద్, ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ పాలకవర్గం పాల్గొన్నారు

## అడ్లూరు ఎల్లారెడ్డిలో విదేశీ కల్ప మొక్కల నివారణపై రైతులకు అవగాహన సదస్సు



**సదాశివనగర్ ఆగస్టు4 (జనంసాక్షి)** సదాశివనగర్ మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు రైతులకు విదేశీ కల్ప (ఇన్వేసివ్) మొక్కల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్యారా లీగల్ వాలంటీర్లు స్వప్న, అబ్దుల్ లతీఫ్ షేక్ అలీముద్దీన్ ఆధ్వర్యంలో, జుజూ ఖీూఔచీ సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సమన్వయంతో నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విదేశీ కల్ప మొక్కలు వ్యవసాయ పంటలు, పచ్చిక బయళ్లు, జీవ వైవిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని, వాటిని ప్రారంభ దశలోనే గుర్తించి తొలగించడం ద్వారా పంటలను రక్షించుకోవచ్చని రైతులకు వివరించారు. . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల నర్సింలు, పంచాయతీ కార్యదర్శి వెంకట్, వార్డు సభ్యుడు ప్రసాద్, రాజేశ్వర్, అయ్యావుల గంగాధర్, సంజీవరెడ్డి, సిద్ధి రాములు, రంగమోహన్, రంగస్వామి తదితరులు,

# హత్య కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు



**సమర్థవంతమైన దర్యాప్తుతో నేరం రుజువు**

**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి ఆగస్టు 4 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా బీర్కూర్ పోలీసుల సమర్థవంతమైన దర్యాప్తుతో ఎనిమిదేళ్ల క్రితం జరిగిన హత్య కేసులో ఇద్దరు నిందితులకు జిల్లా కోర్టు జీవిత ఖైదు విధించింది. ఒక్కొక్కరికి రూ. 2,000 జరిమానా కూడా విధిస్తూ జిల్లా న్యాయమూర్తి శ్రీమతి పి. ముక్తిద తీర్పు వెలువరించారు. 2018 సెప్టెంబర్ 2న బీర్కూర్ మండలం బారంగెడ్గి గ్రామానికి చెందిన వడ్ల మారుతి హత్యకు గురయ్యాడు. కుటుంబ సభ్యుల మధ్య పదేళ్లుగా కొనసాగుతున్న ఆస్తి, భూమి వివాదాలే ఈ హత్యకు కారణమయ్యాయి. నిందితుడు వడ్ల సాయిలు తన అన్న వడ్ల మారుతిని మృదంగం మరమ్మతుల పేరుతో ఇంటికి పిలిపించి, తన కుమారుడు వడ్ల గజానంద్‌తో కలిసి వడ్రంగి బాడిషతో తలపై దాడి చేసి హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఫిర్యాదు మేరకు బీర్కూర్ పోలీసులు కేసు నమోదు చేసి సాక్షుల వాంగ్మూలాలు, శాస్త్రీయ ఆధారాలు, ఇతర పక్కా సాక్ష్యాలను సేకరించి నిందితులు వడ్ల గజానంద్ (ూ1), వడ్ల సాయిలు (ూ2)లపై అభియోగ పత్రం దాఖలు చేశారు. కోర్టులో సమర్పించిన సాక్ష్యాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితులపై నేరం రుజువైందని నిర్ధారించి ఇద్దరికీ జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి రూ. 2,000 జరిమానా విధించింది. ఈ కేసులో ప్రభుత్వ తరఫున సమర్థవంతంగా వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ సూర్య ప్రసాద్, కేసును శాస్త్రీయంగా దర్యాప్తు చేసిన అప్పటి బీర్కూర్ సీఐ శ్రీనివాస్ రావు (ప్రస్తుతం ఎల్లారెడ్డి డీఎస్పీ), అప్పటి ఎస్ఐ ఎం. సంపత్, ప్రస్తుత సీఐ తిరుపయ్య, ఎస్ఐ రాములు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ రామేశ్వర్ రెడ్డి, సీడీవో మోహన్ సింగ్‌లను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ అభినందించారు

# శిథిల ట్యాంక్ నీడలో ప్రాణాలు..

**కొత్త ట్యాంక్ మాత్రం అసంపూర్తి!**

**40 ఏళ్ల పాత వాటర్ ట్యాంక్ తొలగించి, కొత్త ట్యాంక్‌ను వెంటనే అందుబాటులోకి తేవాలి**



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు4 (జనంసాక్షి)**కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో తాగునీటి సమస్యతో పాటు భద్రతా సమస్య కూడా ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. దాదాపు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన పాత వాటర్ ట్యాంక్ ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ఎప్పుడు కూలిపోతుందోనన్న భయంతో ట్యాంక్ పరిసరాల్లో నివసిస్తున్న కుటుంబాలు నిత్యం భయాం దోళనల మధ్య కాలం గడుపుతున్నాయి . ఈ విషయాన్ని స్థానిక ప్రజలు 13వ వార్డు కౌన్సిలర్ లలిత చిట్టిబాబుకు తెలియజేసి, వెంటనే సంబంధిత అధి కారులతో మాట్లాడి శాశ్వత పరి ష్కారం చూపిం చాలని కోరారు . ప్రమాదకర స్థితిలో ఉన్న పాత ట్యాంక్‌ను వెంటనే తొలగించి ప్రజల ప్రాణాలకు ముప్పు లేకుండా చర్యలు తీసుకో వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మరోవైపు, వార్డులో నిర్మాణం ప్రారంభించిన కొత్త వాటర్ కొత్త ట్యాంక్ అందుబాటులోకి రాకపోవడం, పాత ట్యాంక్ శిథిలావస్థలో ఉండడంతో తాగునీటి సరఫరాపై కూడా ప్రభావం పడుతోందని స్థానికులు చెబుతున్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తాగునీటి అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించాలని వారు కోరుతున్నారు. శిథిల ట్యాంక్‌ను వెంటనే కూల్చివేసి, అసంపూర్తిగా ఉన్న కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

## ప్రజల్లో సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాలపై చైతన్యం పెంచాలి



**రుద్రంగి ఆగస్టు 4 (జనం సాక్షి)**గ్రామీణ ప్రాంత ప్రజలకు, యువతకు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిలో చైతన్యం తీసుకు రావాలని జిల్లా ఎస్పీ అధికారు లకు సూచించారు. మంగళవారం రోజున రుద్రంగి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్‌లోని వివిధ రికార్డులు, కేసుల నిర్వహణ, స్టేషన్ పరిసరాలు, విధుల నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారులు ,సిబ్బంది అప్రమ త్తంగా వ్యవహరిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా సేవలు అందించాలని , విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. గ్రామాల్లో రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహణను మరింత పటిష్ఠం చేయాలని,అలాగే రౌడీషీటర్లు, గంజాయి, పేకాట, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించాను. గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలకు ,యువతకి గంజాయి వలన కలుగు అనర్థాలపై,సైబర్ నేరాలపై,రోడ్డు ప్రమాదలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. నేను సైతం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి, నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో వాటి పాత్రను తెలియజేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు,సి.ఐ రవీందర్,ఎస్.ఐ మోతిలాల్, సిబ్బంది ఉన్నారు.

## స్కూల్ యూనిఫార్మ్స్ కుట్టు పనులను వేగవంతంగా నాణ్యతతో పూర్తి చేయాలి




**గాంధారి ఆగస్టు4(జనం సాక్షి)**గాంధారి మండలంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న స్కూల్ యూనిఫార్మ్స్ స్టిచ్చింగ్ పనులను గౌరవనీయులు జిల్లా డీఆర్డీఓ శ్రీ దామోదర్ రెడ్డి సార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా యూనిఫార్మ్స్ కుట్టు పనులు చేపడుతున్న మహిళలు, స్టిచ్చింగ్ పై సిబ్బందితో మాట్లాడి, ప్రతి యూనిఫార్మ్‌ను అత్యుత్తమ నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి విద్యార్థులకు అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళా సంఘాలకు ఇలాంటి ఉపాధి అవకాశాలు ఆర్థిక స్వావలంబనకు బాటలు వేస్తాయని పేర్కొంటూ , ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టే విధంగా బాధ్యతా యుతంగా పనిచేయాలని సూచించారు . అనంతరం బ్యాంకు రుణాల పురోగతి, సోషల్ మొబిలైజేషన్ కార్యక్రమాలపై సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మహిళా సంఘాల బలోపేతం, రుణాల సకాలంలో చెల్లింపులు, కొత్త సభ్యుల చేర్పు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన కుటుంబానికి చేరవేయడంలో క్షేత్రస్థాయి సిబ్బంది కీలక పాత్ర పోషించాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డీపీఎం రాజయ్య సార్, ఏపీఎం ప్రసన్నకుమార్ సార్, సీసీలు గౌరె రాములు, రమేష్, సౌజన్య, అకౌంటెంట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన వెంటనే ముర్రు పాలు ఇవ్వడమే తల్లి బిడ్డకు తొలి కానుక



కామారెడ్డి, జిల్లా ప్రతినిధిఆగస్టు 4 (జనం సాక్షి)ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 38వ వార్డులో ఉన్న స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పుట్టిన వెంటనే శిశువుకు ముర్రు పాలు ఇవ్వడమే తల్లి బిడ్డకు అందించే తొలి అమూల్యమైన కానుక అని పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. శిశువులకు తల్లిపాలే సంపూర్ణమైన, సురక్షితమైన ఆహారమని, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలే అందించాలని తెలిపారు. అదేవిధంగా, ఆరు నెలలు దాటిన తర్వాత ప్రభుత్వం అందించే బాలామృతంను పిల్లలకు తప్పనిసరిగా అందించాలని సూచించారు. బాలామృతంలో పిల్లల ఎదుగుదలకు అవసరమైన అన్ని రకాల పోషకాలు సమృద్ధిగా ఉంటాయని, దీనిపై నిర్లక్ష్యం వహించకుండా ప్రతి తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సాబేదా బేగం, అంగన్‌వాడీ సిబ్బంది, వార్డు ప్రజలు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీ పాఠశాలకు తాగునీటి సమస్యకు

# పరిష్కారం కొత్త బోరు ఏర్పాటు

**గంభీరావుపేట, ఆగస్టు 4 (జనం సాక్షి;)**గంభీరావుపేట మండలంలోని



కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ నిధులతో సర్పంచ్ మల్లు గారి పద్మ, చేతుల మీదుగా కొత్తగా బోర్ వేయించారు వారు మాట్లాడుతూ పాఠశాలకు తగినంత తాగునీరు అందే అవకాశం ఏర్పడింది. కొంతకాలంగా తాగునీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థినులు, సిబ్బందికి ఈ బోర్ ఏర్పాటు ద్వారా ఉపశమనం లభించనుంది. పాఠశాలలో స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు ఈవో వినీల్ రెడ్డి, ఉన్నారు

## చిగురుమామిడిలో తల్లిపాల వారోత్సవాలు



**చిగురుమామిడి ఆగస్టు 4(జనంసాక్షి):**మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు,విహెచ్ ఎన్ డిఏవై కార్యక్రమాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని ప్రసాద్ హాజరై బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని ఆ పాలు బిడ్డకి మొదటి టీ కావంటిదన్నారు. అందులో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది,ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే త్రాగించాలని,ఏ ఇతర పానీయాలు తాగించరాదు అని అన్నారు.మండల వైద్యాధికారి డాక్టర్ ప్రిసిల్లా మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు మాత్రమే కావాలని ఇంటిదగ్గర డెలివరీలు సురక్షితం కాదని,పిల్లలకి టీకాలు సరైయినా సమయంలో వేయించాలన్నారు.సీడీపీఓ శ్రీలత హాజరై పుట్టిన ఆరు నెలల తర్వాత అనుబంధ పోషకాహారం మొదలు పెట్టాలన్నారు.తల్లిపాలు కొనసాగించాలని,అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.6నుంచి మూడు సంవత్సరాల పిల్లలకి బాలామృతం, కోడిగుడ్లు టేక్ హోమ్ రేషన్ ఇవ్వనైనది.0నుంచి 5 సంవత్సరాల పిల్లల బరువులు తూచనైనదాన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భవాని ప్రసాద్,సిడిపిఓ శ్రీలత,పి.హెచ్.సి డాక్టర్ పిసిల్లా,బీసీ ప్రణీత, సూపర్వైజర్ సుల్తానా, ఏఎన్ఎం లక్ష్మి,సెకండ్ ఏఎన్ఎమ్ రజిత,అంగన్వాడి టీచర్లు ధనలక్ష్మి,అనురాధ,సంపూర్ణ,ఇందిరా ఆశలు, గర్భవతులు బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ స్టీరింగ్ పట్టిన సర్పంచ్



**నిజాంసాగర్, ఆగస్టు 4 (జనం సాక్షి):** కామారెడ్డి జిల్లా నిజాం సాగర్ మండలం ఆరేపల్లి గ్రామంలో సేవాభావానికి నిదర్శనంగా నిలిచే ఘటన చోటుచేసుకుంది. గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ అనారోగ్యంతో విధులకు హాజరుకాలేకపోవడంతో సర్పంచ్ నందాస్ మోహన్ స్వయంగా ట్రాక్టర్ నడిపి గ్రామంలోని చెత్తను సేకరించారు.పదవి అంటే అధికారం మాత్రమే కాకుండా బాధ్యత కూడా అనే విషయాన్ని తన చర్యతో చాటిచెప్పిన సర్పంచ్ మోహన్, గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ఎక్కడా ఆగిపోకుండా చూసుకున్నారు. స్వయంగా ట్రాక్టర్ స్టీరింగ్ పట్టి చెత్త సేకరణలో పాల్గొనడం గ్రామస్థుల ప్రశంసలను అందుకుంది.

## ఆయిల్ పాములో అంతర పంటల సాగుతో రైతులకు అదనపు ఆదాయం



**ముత్తారం,ఆగస్టు 04 (జనంసాక్షి):**ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటల సాగు చేపట్టడం ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందడంతో పాటు భూమిని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని ముత్తారం మండల వ్యవసాయ అధికారి శ్రీమతి జె. అనూష తెలిపారు. ముత్తారం మండలం మైదంబండ గ్రామానికి చెందిన రైతు బియ్యని లింగం సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను ఆమె మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పంట పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన వ్యవసాయ అధికారి,ఆయిల్ పామ్ మొక్కలు పూర్తిస్థాయిలో పెరిగే తొలి మూడు నుంచి నాలుగు సంవత్సరాల వరకు తోటలో ఖాళీగా ఉండే స్థలాన్ని అంతర పంటల సాగుకు వినియోగిస్తే అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు. ప్రధాన పంట దిగుబడి వచ్చే వరకు రైతులకు ఆర్థికంగా ఈ పద్ధతి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు.ఆయిల్ పామ్ తోటల్లో కంది,పెసర, మినుము వంటి పప్పుధాన్య పంటలతో పాటు నువ్వులు, పొద్దుతిరుగుడు వంటి నూనెగింజల పంటలు,అలాగే కాకర,బీరకాయ,సొరకాయ, బెండకాయ వంటి కూరగాయల పంటలను అంతర పంటలుగా సాగు చేయవచ్చని సూచించారు.దీంతో రైతులకు ఏడాది పొడవునా ఆదాయం లభించడమే కాకుండా నేల సారవంతత కూడా మెరుగుపడుతుందని, కలుపు మొక్కల పెరుగుదల తగ్గి భూమి సద్వినియోగం అవుతుందని తెలిపారు.ప్రస్తుతం ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణతో పాటు బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్) ఏర్పాటుకు రాయితీలు అందిస్తున్నందున రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆయిల్ పామ్ సాగులో ఆధునిక సాంకేతిక పద్ధతులను అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం సాధించవచ్చని పేర్కొన్నారు.అంతర పంటల ఎంపిక, ఎరువుల యాజమాన్యం,నీటి నిర్వహణ, పురుగులు--తెగుళ్ల నివారణ వంటి అంశాల్లో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు నిరంతరం సాంకేతిక సూచనలు అందిస్తారని తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే సమీప వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని రైతులకు సూచించారు.ఈ క్షేత్ర పరిశీలనలో వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) బి. శశిధర్, మనీషా తోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు

## సీ.ఎం.ఆర్ రైస్ మిల్లులలో నమోదైన కేసులపై సమీక్ష నిర్వహించిన పోలీస్ కమిషనర్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 04: జనం సాక్షి** సీ.ఎం.ఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) రైస్ మిల్లులలో చోటుచేసుకున్న అవకతవకల నేపథ్యంలో ఇప్పటివరకు నమోదైన కేసుల పురోగతిపై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి స్వాధీనం చేసుకున్న ధాన్యం, బియ్యం సంబంధిత రికార్డుల పరిశీలన నిందితులపై తీసుకుంటున్న చట్టపరమైన చర్యలు , మిగిలిన కేసుల విచారణ వేగవంతం చేయడం తదితర అంశాలపై పోలీస్ కమిషనర్ సమగ్రంగా సమీక్షించారు.సీ.ఎం.ఆర్ ధాన్యం ,బియ్యం నిర్వహణలో పారదర్శకతను పాటించాలని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. సివిల్ సప్లై శాఖ అధికారులు పోలీసు అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భవిష్యత్తులో ఇటువంటి అవకతవకలు పునరావృతం కాకుండా నిరంతర తనిఖీలు నిర్వహించి, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) శుభం ప్రకాష్ జిల్లా సివిల్ సప్లై అధికారి ఎం శ్రీకాంత్ రెడ్డి , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ శ్రీధర్ రెడ్డి,మల్లేష్ , సిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఆర్ అంజయ్య ,జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ ప్రవీణ్ ,జిల్లా అసిస్టెంట్ సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ అరవింద్ రెడ్డి , రైస్ మిల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దయానంద్ గుప్తా,రాష్ట్ర రైస్ మిల్ అసోసియేషన్ సెక్రటరీ వడ్డీ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

# యువ ఇంజనీర్లకు నాగుల మల్లయ్య పురస్కారం



**సిరిసిల్ల టౌన్ ఆగస్టు4(జనంసాక్షి)** కీ,శే,నాగులమల్లయ్య జయంతి సందర్భంగా, అంతర్జాతీయ స్థాయిలో అంతరిక్షరంగ యవనికలో మెరిసిన సిరిసిల్ల తెలుగుతేజాలు నాగుల మల్లయ్య పురస్కారాన్ని మంగళవారం ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ చేతుల మీదుగా అందుకున్నారు. సిరిసిల్లకు చెందిన అడుప సంతోష్ కుమార్, అడుప కిరణ్, బొమ్మదేవి నాగరాజులకు ప్రతి ఏటా ఇచ్చే నాగులమల్లయ్య స్మారకార్థం ఇచ్చే పురస్కారాన్ని ఈ సంవత్సరం ఈ యువతేజాలకు నాగుల మల్లయ్య పురస్కార కమిటీ ప్రకటించింది. ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన పురస్కార సభలో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై నాగుల మల్లయ్య కృషి చేశారన్నారు. నాగుల మల్లయ్య ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు, జిల్లా నుంచి యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములై విక్రమ్-1 వంటి అంతరిక్ష ప్రాజెక్టుల్లో కీలకపాత్ర పోషించడం గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సంగీతం శ్రీనివాస్, సూరదేవరాజు, బొద్దుల శ్రీనివాస్, గడ్డం నర్సయ్య ఆకునూరి శంకరయ్య, పురస్కార కమిటీ కన్వీనర్లు ఎం,డి,సలీం, నాగుల సంతోష్, జగన్ గౌడ్, ప్రముఖ సాహితీవేత్తలు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామసభలు



**గంభీరావుపేట, ఆగస్టు 4 జనం సాక్షి;** గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక లో భాగంగా గంభీ రావుపేట మండలంలోని గంభీరావు ే ఎట, ముస్తఫా నగర్ గ్రామాలలో సర్పంచ్ల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాభి వృద్ధికి సంబం ధించిన పలు అంశాలపై ప్రజల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు. తాగునీటి సౌకర్యం, పారి శుద్ధ్యం, అంతర్గత రహదారులు వీధి దీపాలు, డ్రైనేజీ, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై గ్రామస్థులు తమ సమస్యలను అధి కారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని అధికారులు తెలిపారు. ఈ గ్రామ సభలో సర్పంచ్ల తోపాటు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గాంధీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు



గంభీరావుపేట, ఆగస్టు 4 జనం సాక్షి; గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ఆవరణలో ఉన్న గాంధీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం రాష్ట్రీయ బాల్య స్వస్థ కార్యక్రమంలో భాగంగాఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య బృందం విద్యార్థుల సాధారణ ఆరోగ్య పరిస్థితి, ఎత్తు, బరువు, కంటి చూపు, దంతాలు తదితర అంశాలను పరీక్షించి అవసరమైన ఆరోగ్య సూచనలు అందించింది. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పోషకాహారం తీసుకోవాలని, అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రది ంచాలని వైద్యులు సూచిం చారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ , అఖిల, పవిత్ర శిరీష, ఆశాలుపాల్గొని విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు

## హనీషాకు భరతనాట్య ఉత్తమ ప్రదర్శనకు అవార్డు



ఆర్మూర్,ఆగస్టు4(జనంసాక్షి):తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్టలో భరతనాట్య కార్యక్ర మంలో ఆర్మూర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన మౌనిక సతీష్ గౌడ్ ల కూతురు హనిషా ఉత్తమ ప్రదర్శన కనబరిచి అవార్డును అందుకున్నారు.భరతనాట్యంలో ఉత్తమ ప్రతాప కనబరిచిన హనిషాను పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ గౌడ సంఘం ప్రతినిధులు చిన్నారిని శాలువతో సత్కరించారు.తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చేలా చిన్ననాటి నుండే నాట్య ప్రదర్శనను చూపి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వది ంచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లింగా గౌడ్,తెలంగాణ గౌడ యువజన సంఘం ఉపాధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్,హౌసింగ్ బోర్డు గౌడ సంఘం అధ్యక్షులు జవ్వాజి లింబాగౌడ్, ప్రధాన కార్యదర్శి గంగాధర్ గౌడ్, ఉపాధ్యక్షులు సురేందర్ గౌడ్,గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల హామీలను అమలు చేయాలి



కరీంనగర్ టౌన్, ఆగస్టు 4 ( జనం సాక్షి )కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని తెలంగాణ యునైటెడ్ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మద్దెల రాజేంద్ర ఆరోపించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం వంటిహామీలనుమేనిఫెస్టోలో ప్రకటించి నప్పటికీ, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాటిని విస్మరించి ందని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడంతో ఆటో డ్రైవర్ల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతిన్నదని, గత మూడు సంవత్సరాలుగా వారి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. కొందరు ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ ఈ-వి ఆటోలను ప్రవేశపెట్టే ఆలోచన కూడా ప్రస్తుత ఆటో డ్రైవర్ల ఉపాధిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లపై కక్షసాధింపు ధోరణిని విడనాడి, ఎన్నికల హామీలను అమలు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని మద్దెల రాజేంద్ర డిమాండ్ చేశారు.

# నిండుకుండలా మారిన కామారెడ్డి పెద్ద చెరువు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 4 (జనం సాక్షి )ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కామారెడ్డి పట్టణంలోని చారిత్రాత్మక పెద్ద చెరువు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుని అలుగు పారుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇప్ప శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా చెరువు కట్టపై గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పూలు చల్లి జలహారతి సమర్పించారు. అనంతరం చెరువు పరిసర ప్రాంతాలు, నీటి ప్రవాహాన్ని పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ, కామారెడ్డి ప్రాంతానికి జీవనాడిగా ఉన్న పెద్ద చెరువు నిండుకుండలా మారడం ప్రజలకు ఆనందాన్ని కలిగించే విషయమన్నారు. చెరువు నిండటంతో పట్టణ ప్రజల తాగునీటి అవసరాలు తీరడంతో పాటు, పరిసర ప్రాంత రైతులకు సాగునీటి కొరత ఉండదని తెలిపారు. సమృద్ధిగా కురిసిన వర్షాలు వ్యవసాయాభివృద్ధికి, భూగర్భ జలాల పెరుగుదలకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అలాగే చెరువును సందర్శించేందుకు వచ్చే ప్రజలు అలుగు పారే ప్రాంతాల వద్దకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్నారులను నీటి ప్రవాహాలకు దూరంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు అంజాద్, రామ్మోహన్, గోనే శ్రీనివాస్, మాజీద్, బబులు, సాయిలు, లడ్డు, జావీద్ తదితరులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ పథకాలు అందించాలి




వర్ధిల్లు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు కొండేల మారుతి

మంథని ఆగస్టు 04, (జనంసాక్షి ): పెద్దపల్లి జిల్లా మంథనిలో నిర్వహించిన వర్ధిల్లు తెలంగాణ ఉద్యమ సంస్థ ద్విదశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడారు. వర్ధిల్లు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు కొండేల మారుతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు శ్రమించిన ఉద్యమకారులకు ప్రభుత్వం సత్వరమే సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. 2006 లో స్థాపించబడిన ఈ ఉద్యమ సంస్థ ప్రతినిధి బృందం రానున్న రెండు, మూడు రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఐటీ శాఖ మంత్రి, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ కే.కే. నేతృత్వంలోని కమిటీ సభ్యులను కలిసి ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించిన వినతిపత్రాన్ని అందజేయనున్నట్లు తెలిపారు.

# పరిమళ కాలని వాసులకు ప్రత్యేక వైద్య శిబిరం



జమ్మికుంట,ఆగస్టు 04 (జనం సాక్షి): జమ్మికుంట మండలం తనుగుల గ్రామపంచాయతీ పరిధిలోని పరిమళ కాలనీ వాసులకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కరీంనగర్ అడిషనల్ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుధా రాజేంద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం (సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు) నిర్వహించారు. ఈ క్యాంపులో లెప్రసీ విభాగం,ఐ సి టి సి విభాగం,ఎన్ టి ఈ పి విభాగం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొని హెచ్ఐవి, హెపటైటిస్ బి, సిఫిలిస్,టీ బి, బి పి,షుగరు వంటి పరీక్షలు చేసి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ శిబిరాన్ని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రధాదాస్ సందర్శించారు. ఈ సందర్భంగా అడిషనల్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుధా రాజేంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు విధిగా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మలేరియా, డెంగ్యూ,చికెన్ గునియా మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత,డ్రైడే ప్రత్యేకత గురించి వివరించారు. లెప్రసీ తో బాధపడుతున్న వ్యక్తులు వాడుతున్న మందులు వారి జీవన స్థితిగతులను పరిశీలించారు. లెప్రసీతో బాధపడుతున్న వ్యక్తులకు పాదరక్షలు పంపిణీ చేశారు. బీపీ,షుగర్ మందులు ప్రైవేట్ మందులు వాడేవారు ప్రభుత్వ మందులనే వాడాలని తద్వారా ఆర్థిక భారం తగ్గుతుందని ప్రభుత్వ మందులు సమర్థవంతంగా పనిచేస్తాయని వారికి వివరించారు. అనుకోకుండా ఎవరైనా అనారోగ్యం బారిన పడితే అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకోవాలని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ కార్తీక్, డిపిఎంఓస్ కృపలాదేవి ప్రకాష్ రావు,సి హెచ్ ఓ సదానందం, హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, ఏఎన్ఎంలు మనీ, రజిత,ఐ సి టి సి కౌన్సిలర్ మహిపాల్,ల్యాబ్ టెక్నీషియన్ ఇబ్రహీం,టీబీ స్క్రీనింగ్ శ్రీనివాస్,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సముద్రాలింగాపూర్ లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

గంభీరావుపేట ఆగస్టు 4 (జనం సాక్షి!)సముద్రలింగాపూర్ గ్రామం లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాన్ని ఏఎంసీ చైర్మన్ ,కాంగ్రెస్ పార్టీ



నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కలిసి మంగళవారం రోజున ప్రారంభించారు, ఈ సందర్భం గా ఏఎంసీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు లు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని కతీజ సయ్యద్ ల ఇరవై ఏండ్ల స్వంతింటి కల సాకారం చేసిందని అన్నారు,గుడిసెలు లేని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమనీ అన్నారు,ఈ నెలలో రెండు లక్షల మందికి కొత్త పెన్షన్లు మంజూరు కు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని కొమిరిశెట్టి విజయ తిరుపతి,పర్శ హన్మాండ్లు తెలిపారు,కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి పంపించిన సారె చీర ను లబ్దిదారులకు అందజేశారు, స్వంతింటి కల నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గం ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి లకు లబ్దిదారులు కతీజా సయ్యద్ లు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కూరెళ్లి రామచంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ పూజం భూమారాజం నాయకులు కిషన్‌నాయక్,గణేష్,దేవయ్య,నాంపల్లి,తిరుపతి,రాంరెడ్డి,నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# ఉత్తునూర్‌లో మధ్యాహ్న భోజనం, పారిశుధ్య పనులను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్



సదాశివనగర్, ఆగస్టు4 (జనంసాక్షి): సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ అశోక్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపైఆరా తీశారు. అనంతరం గ్రామంలోని పారిశుధ్య పనులను పరిశీలించి, పరిశుభ్రత నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య చర్యల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన అశోక్ ఇదే విధంగా గ్రామ పరిశుభ్రతను కొనసాగించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గైని రాజయ్య, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, జిపిఓ రాజేశ్వర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దోమల నివారణకు ఆయిల్ బాల్స్



పెద్ద కొడప్గల్ ఆగస్టు 04 (జనంసాక్షి): ఇటీవల కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీళ్ళు నిలుస్తున్నాయి. నీరు నిల్వ ఉండి, అవి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారే ప్రమాదం ఉంది. దీనిని అరికట్టేందుకు పెద్ద కొడప్గల్ మండలం కాటేపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ సిబ్బందితో కలిసి నీటి గుంతల్లో ఆయిల్ బాల్స్‌ను వదిలారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామస్తులు ఇంటి చుట్టుపక్కల నీళ్లు నిలువకుండా జాగ్రత్తలు వహించాలని, నీటి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.-

## 6న సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభను విజయవంతం చేయాలి



**సదాశివనగర్ ఆగస్టు 04 (జనంసాక్షి** )సామాజిక న్యాయ తెలంగాణ సాధనే లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 6న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న "సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ"ను విజయవంతం చేయాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాలాలి సాయిగౌడ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆదేశాల మేరకు మండలంలోని తెలంగాణ రక్షణ సేన నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున సభకు తరలిరావాలని కోరారు.రాష్ట్రంలోని ప్రతి సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం దక్కాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా జనాభాలో అధిక శాతం ఉన్న బీసీ వర్గాలకు తగిన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఈ సంకల్ప సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో సముచిత భాగస్వామ్యం కల్పించాలనే సంకల్పంతో ఈ సభ జరుగుతోందని తెలిపారు.రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామ అధ్యక్షుడు మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, కుప్రియల్ గ్రామ అధ్యక్షుడు చాకలి లింగం, శివ, జంగంగారి సాయిలు, లక్ష్మణ్, శ్రావణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మొన్నటి వర్షానికి చిత్తడిగా మారిన కొత్తపల్లి గ్రామ ప్రధాన రహదారి



**గంభీరావుపేట ఆగస్టు 4( జనం సాక్షి:)**ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొత్తపల్లి గ్రామ ప్రధాన రహదారి పూర్తిగా చిత్తడిగా మారింది. రహదారిపై బురద పేరుకుపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు జారిపడే ప్రమాదం ఉండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, రైతులు, అత్యవసర సేవల కోసం ప్రయాణించే వారు ఈ రహదారిపై నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారిని వెంటనే మరమ్మతు చేసి, నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇలాంటి సమస్య గతంలో కూడా ఉన్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు.

## ఎంఆర్సీకి స్టీల్ ప్లేట్ల పంపిణీ



**ఇల్లంతకుంట జూలై 04(జనంసాక్షి** )ఎమ్ఆర్సి లో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం సందర్భంగా పర్యావరణ హితం కొరి ప్లాస్టిక్ వాడకూడదని భోజనం చేయుటకు ఇల్లంతకుంట మండల శాఖ టిపియు ఎస్ ఆధ్వర్యంలో ఎంఆర్సీ (వీ=జ)కి స్టీల్ ప్లేట్లను అందజేశారు. ఇట్టి కార్యక్రమం లో ఎంఈవో చెప్యాల శ్రీనివాస్ గౌడ్ మండల శాఖ అధ్యక్షుడు బ్రహ్మచారి మండల ప్రధాన కార్యదర్శి మదనుధన్ రావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్నన్న రేషన్ సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలి



**చిగురుమామిడి ఆగస్టు 4(జనంసాక్షి):**మండలంలోని ఉల్లంపల్లి గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న ఇన్‌చార్జి డీలర్ వ్యవస్థకు తెరపడగా,ఉల్లంపల్లి గ్రామానికి చెందిన ఇట్టబోయిన సంధ్యను ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా నూతన రేషన్ డీలర్‌గా నియమించిందని ఆ గ్రామ సర్పంచ్ అలవాల శంకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె బాధ్యతలు స్వీకరించిన కార్యక్రమం గ్రామ సర్పంచ్ అలువాల శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.హుస్నాబాద్ ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రేషన్ సార్కులను సక్రమంగా పంపిణీ చేసి అన్ని వర్గాల ప్రజల మనలను పొందాలని,ప్రజలు రేషన్ షాప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గ్రామ ప్రజలకు పారదర్శకంగా,నాణ్యమైన సేవలు అందించాలని నూతన డీలర్‌కు సూచించారు.గ్రామ ప్రజలందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అందించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.గ్రామానికి చెందిన మహిళకు డీలర్ బాధ్యతలు దక్కడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ,ఆమె ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మార్క రాజు కుమార్ గౌడ్,ఆర్ ఐ నాగరాజు,వార్డు సభ్యులు మధు,కార్యదర్శి జ్యోతి,సీఏ శ్రీలత,శారద,కానవేణి శివకుమార్,మల్లేశం,నర్సయ్య, మహేందర్,ఇతర ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు, మహిళలు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన డీలర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకులు అబద్ధాల మీద పునాదులు వేసుకొని కాలం గడుపుతున్నారు



**గొల్లపల్లి ఆగస్టు 4( జనం సాక్షి:)**గొల్లపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ నాయకులు అబద్ధాల మీద పునాదులు వేసుకొని కాలం గడుపుతున్నారు అని అన్నారు.మేడిగడ్డ బ్యారేజ్ దగ్గర రెండు పిల్లర్లు కుంగిపోతే కాళేశ్వరం కూలింది అనడం వారి యొక్క అజ్ఞానానికి నిదర్శనం అని అన్నారు.రేవంత్ రెడ్డి కేసీఆర్ మీద ఉన్న అక్కసు పక్కన పెట్టి తెలంగాణ ప్రజల కోసం ఆలోచించాలి అని అన్నారు.ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కాంగ్రెస్ ప్రభుత్వంలో కట్టింద్రు అని చెప్పడం హాస్యాస్పదం అని అన్నారు.2004 లో కాంగ్రెస్ బిఆర్ఎస్ సంకీర్ణ ప్రభుత్వంలో ఎల్లంపల్లి ప్రాజెక్టుకి శంకుస్థాపన చేశారనే విషయం గుర్తు చేసుకోవాలి అని అన్నారు.అదే ఎల్లంపల్లి ప్రాజెక్ట్ శంకుస్థాపన సమయంలో దాని ఎమ్మెల్యే మా కొప్పుల ఈశ్వర్ అనే విషయం తెలుసుకోవాలి అన్నారు.నంది పంపుహౌస్ కి ఎల్లంపల్లి నీళ్లు వస్తున్నాయి కాళేశ్వరం కాదు అని అంటున్నారు. మరి అక్కడి నుండి ఎలా వచ్చాయో? కేసీఆర్ కట్టిన కాళేశ్వరం లో భాగమే నంది పంప హౌస్ అని అన్నారు.ఇప్పటికీ అయిన కేసీఆర్ ను బద్నాం చేసే ప్రయత్నం మానుకొని రాష్ట్ర అభివృద్ధి మీద దృష్టి పెట్టాలి అని అన్నారు. ఇంకోసారి కేసీఆర్ మీద కొప్పుల ఈశ్వర్ మీద ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకునేది లేదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు,మాజీ సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల గంగారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం,నాయకులు క్యాతం రవీందర్‌రెడ్డి ఎరవేని రమేష్, కనుకుట్ల లింగారెడ్డి, అశోక్ రావు,కిషన్,నల్ల శ్యామ్,అవారి చందు,ఆకుల నగేష్,శోభన్,క్యాస సతీష్, రత్నం, కోమల్ల జలంధర్ ,జనప వెంకటేష్,వీరస్వామి, తాండ్ర కిరణ్,మ్యాదరి రమేష్,భోనగరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా చల్లూరి రాజేందర్ నియామకం



**శంకరపట్నం, ఆగస్టు 4 (జనం సాక్షి):**కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త చల్లూరి రాజేందర్ను ఆర్టీఐ ఌ హ్యూమన్ రైట్స్ లేబర్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ మేరకు సంస్థ జాతీయ అధ్యక్షుడు టి. రమేశ్ బాబు నియామక పత్రాన్ని అందజేశారు.జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన రాజేందర్, పౌర హక్కుల విభాగంలో కరీంనగర్ ప్రాంత బాధ్యతలను నిర్వహించనున్నారు. ప్రజల్లో సమాచార హక్కు (ఆర్టీఐ)పై అవగాహన కల్పించడం, మానవ హక్కుల పరిరక్షణ, కార్మికుల సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం కోసం సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా కృషి చేయాలని సంస్థ ప్రతినిధులు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన సంస్థ జాతీయ అధ్యక్షుడు టి. రమేశ్ బాబు, జాతీయ కోశాధికారి జి. శ్రీనివాస్, జాతీయ కార్యదర్శి పూస పరుశరాములుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంస్థను జిల్లా స్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు పౌరుల హక్కుల పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ నియామకంతో సంస్థ కార్యకలాపాలు జిల్లాలో మరింత విస్తృతమవుతాయని, ప్రజలకు సమాచార హక్కు, మానవ హక్కులు, కార్మిక హక్కులపై అవగాహన పెంపొందించేందుకు రాజేందర్ సమర్థవంతంగా సేవలందిస్తారని సంస్థ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## జలకల సంతరించుకున్న చెరువులు, కుంటలు



**పెద్ద కొడప్గల్ ఆగస్టు 04 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని అన్ని గ్రామాల చెరువులలో, కుంటలలో ఇటీవల కురిసిన వర్షాలకు నీరు చేరుకున్నాయి. ఎండాకాలం విపరీతమైన ఎండలకు నీళ్ల లేక బోసిపోయిన చెరువులు, కుంటలు ఇటీవల కురుస్తున్న వర్షాలకు నిండుకోవడంతో జలకల సంతరించుకుంది. పలు గ్రామాలలో అలుగులు పారుతున్నాయి. వానాకాలం పంటలకు సరిపడా నీళ్లు చేరుకున్నాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ సేవలు



**నిజాంసాగర్, జూలై 31:(జనంసాక్షి):** నిజాంసాగర్ మండల విద్యా వనరుల కేంద్రం (వీ=జ)లో శుక్రవారం దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజియో థెరపిస్ట్ అరుణ్ కుమార్ విద్యార్థులకు అవసరమైన చికిత్సలు అందించడంతో పాటు, వారి తల్లిదండ్రులకు ఇంటి వద్ద పిల్లలకు చేయించాల్సిన వ్యాయామాలు, వాటి ప్రాముఖ్యత, సరైన విధానాలపై అవగాహన కల్పించారు .దివ్యాంగ విద్యార్థుల శారీరక అభివృద్ధికి క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయించడం ఎంతో అవసరమని ఆయన వివరించారు. తల్లిదండ్రులు నిత్యం పిల్లలకు సూచించిన వ్యాయామాలు చేయించడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం భాస్కర్, ఫిజియో థెరపిస్ట్ అరుణ్ కుమార్, ఎంఐఎస్ రాజు, ఐఈర్టీలు సునీల్ కుమార్, చిన్న సాయిలు, కార్యాలయ సిబ్బంది పంచాక్షరి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ చీరల పంపిణీ

**బోధన్, ఆగస్టు 4 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లి 1వ వార్డులో మంగళవారం ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ మేరకు 1వ వార్డు కౌన్సిలర్ వేములపల్లి లక్ష్మీ రామ్మూర్తి చేతుల మీదుగా వార్డులోని డ్వాక్రా మహిళలకు కౌన్సిలర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తో పాటు మాజీ సర్పంచ్ సాయిలు, మాజీ ఎంపీటీసీ సురేందర్ గౌడ్, మహిళలు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం మాకు నినాదం కాదు .. అది మా విధానం



○ఈ రాష్ట్రంలో కేవలం కవితమ్మ ఒక్కతే బడుగు బలహీన వర్గాల గొంతుక

○6వ తేదీన జరిగే "సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం" సమాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభను విజయవంతం చేద్దాం..

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 4 (జనంసాక్షి) :** కరీంనగర్ నియోజకవర్గం తెలంగాణ రక్షణ సేన అసెంబ్లీ సమావేశం మంగళవారం రోజు నియోజకవర్గ ఇంచార్జ్ అంకం శివరాణి అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశాన్ని ఎర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ... తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కవితమ్మ ఆద్వర్యంలో ఈనెల 6వ తేదీన హైదరాబాద్ లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం లో సామాజిక న్యాయ, తెలంగాణ సంకల్ప సభను విజయవంతం చెయ్యాలని కోరారు. తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవితమ్మ సామాజిక న్యాయం మా పార్టీ నినాదం కాదు అది మా విధానం అని ప్రకటించిన గొప్ప నాయకురాలు అని, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించాలని స్పష్టంగా చెబుతోంది. ఇప్పటివరకు మనల్ని పాలించిన పాలకుల వివక్ష కారణంగా ఇప్పటికీ సమాజంలోని అనేక వర్గాల ప్రజలు సామాజిక, ఆర్థిక, విద్యా రంగాలలో వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటున్నారని సామాజిక న్యాయం అంటే కేవలం సంక్షేమ పథకాలు ప్రకటించడం కాదు. అణగారిన వర్గాలకు విద్య, ఉపాధి, భూమి, ఆరోగ్యం, ఇలా అన్ని వర్గాల ప్రజలతో సమానంగా నాణ్యమైన జీవన విధానాన్ని అందించడంలో ఈ పాలకులు వివక్ష చుపించినారు. ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలు, దివ్యాంగులు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలి. రిజర్వేషన్ల అమలులో కానీ, సంక్షేమ నిధుల పారదర్శక వినియోగించాడంలో కానీ, అనాగరిక వర్గాల ప్రజల కోసం చట్టాల సమర్థవంతంగా అమలు చేయడంలో కానీ, పూర్తిగా విఫలం కావడంతోనే సమాజం ఇప్పటికీ ఇల్లు లేని పేదలు, చదువు లేని వర్గాలు, కనీసం రొడ్డు, కరెంటు లేని గ్రామాలు ఇప్పటికీ ఉన్నాయి అంటే అది పూర్తిగా పాలకుల వైఫల్యం అని వారు అన్నారు. అందుకే తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవితమ్మ సామాజిక న్యాయం మా విధానం అని ప్రకటించి సమాజం వివక్షకు గురైన ప్రజల కోసం వారు తెలంగాణ రక్షణ సేన పార్టీని స్థాపించారు. పాంచజన్యంలో ప్రదానంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉపయోగ పడేవిధంగా సమాజిక న్యాయం, అందరికీ సమాన అవకాశాలు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అని, రాజకీయ నినాదంగా కాకుండా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే కార్యాచరణను కవితమ్మ ఈనెల 6వ తేదీన సరూర్‌నగర్ లో ప్రకటించాబోతున్నారని, కరీంనగర్ నియోజకవర్గం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు, కవితమ్మ అభిమానులు పెద్దఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరింనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ లింగంపల్లి నాగరాజ్, మానకొండూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ చెన్నమల్ల చైతన్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీరాముల రమేష్, ఆదివాసి విభాగం అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గాలి పెల్లి రత్నాకర్, రంగరవేణి లక్ష్మణ్, యండి రాజీ, పూసల పవన్, గర్షకుర్తి విద్యాసాగర్, భాసవేణి తదితరులు పాల్గొన్నారు.



## ముస్తఫానగర్ గ్రామసభలో సమస్యలపై గ్రామస్తుల నిలదీత..

### పెండింగ్ పనులు, తీర్మానాల అమలుపై అధికారులను ప్రశ్నించిన గ్రామస్థులు..

**గంభీరావుపేట, ఆగస్టు 4 (జనంసాక్షి)**

గంభీరావుపేట మండలంలోని ముస్తఫానగర్ గ్రామంలో మంగళవారం సర్పంచ్ బండ సుకన్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలోని వివిధ సమస్యలపై గ్రామస్థులు అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రశ్నించారు.గ్రామస్థుడు గౌరీగారి నాగరాజు గౌడ్ మాట్లాడుతూ, మూడు నెలల క్రితం జరిగిన గ్రామసభలో రడం గుట్ట సమీపంలో బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేయాలని కోరామని, ఇప్పటి వరకు ఆ అంశంపై తీర్మానం కూడా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే, మహాత్మా గాంధీ జాతీయ గ్రామిణ ఉపాధి హామీ పథకం కింద సుమారు రూ.15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదని గ్రామస్థులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా మాజీ వార్డ్ మెంబర్ ఫోరం అధ్యక్షులు బండ రమేష్ మాట్లాడుతూ, పనులు ప్రారంభం కాకపోవడం వల్ల గ్రామ ప్రజలకు ఇబ్బందులు ఎదురవు తున్నాయని అన్నారు. గ్రామాభివృద్ధి పనులను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివంది దేవేందర్, వార్డు సభ్యులు,అనంత భారతి, మారమైన లావణ్య, పంచాయతీ కార్యదర్శి రాజు, ఏఎన్ఎమ్ జ్యోతి, ఆశా వర్కర్ సప్న, నాయకులు బండ దేవయ్య, చిలుక నందం, బండ రవికుమార్, చిలక ఎల్లం తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బెల్లాల్ లో తల్లిపాల వారోత్సవాలు

**బోధన్, ఆగస్టు 4 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం బెల్లాల్ గ్రామంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ సీడీపీఓ నందిని వైద్య మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన బిడ్డకు అరగంటలోపు తల్లిపాలు పాటించాలని, ముర్రుపాల ప్రాముఖ్యత, తల్లిపాలు ఔషధం లాగా ఉపయోగపడుతుందన్నారు. పిల్లలకు ఆరు నెలల లోపు కేవలం తల్లిపాలు పట్టించాలని, తల్లిపాలు పట్టడం వలన తల్లి కలిగే లాభాలు పిల్లలకు కలిగే లాభాలు గురించి వివరించారు. తల్లిపాల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం తర్వాత సామూహిక సీమంతాలు, అన్నప్రాసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోధన్ సిడిపిఓ నందిని, ఉప సర్పంచ్ అన్నపూర్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ గోపిలక్ష్మి, వార్డ్ మెంబెర్స్, ప్రైమరీ స్కూల్ టీచర్స్, హెల్త్ ఏఎన్ఏం సంధ్య, అంగన్వాడీ టీచర్స్ సాయమ్మ, తల్లులు, ఆశాలు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన గుండారం సర్పంచ్



**కమాన్ పూర్, ఆగస్టు 04, (జనంసాక్షి ):** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు మంగళవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ను హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. గుండారం గ్రామ అభివృద్ధికి సహకరించి నిధులు మంజూరు చేయాలని, గ్రామంలో ఉన్న పలు సమస్యల పరిష్కారానికి సహకరించాలని, గుండారం గ్రామంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు చేయాలని కోరుతూ.. మంత్రి శ్రీధర్ బాబుకు సర్పంచ్ జంగిలి పోచాలు వినతి పత్రం అందజేశారు. తమ వినతి పై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి, గ్రామ అభివృద్ధికి అన్ని విధాల సహకరి స్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ సందర్భంగా తెలియజేశారు. తమ వినతిపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబుకు సర్పంచ్ జంగిలి పోచాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన వెంట పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ జంగిల్ కనకయ్య, తంగనపల్లి నరేష్ , గుర్రాల రాకేష్ తదితరులు ఉన్నారు.

## ముున్సిపల్ సాధారణ నిధులతో అభివృద్ధి పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 4 (జనంసాక్షి) :** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, వివిధ డివిజన్లలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 59వ డివిజన్‌లో రూ.10 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం 60వ డివిజన్‌లో రూ.10 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. ఈ పనులు పూర్తయిన అనంతరం స్థానిక కాలనీల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు నగరపాలక సంస్థ కట్టుబడి ఉందని, అభివృద్ధి పనులను నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, కార్పొరేటర్లు మజీద్ హుస్సేన్, నసీం సుల్తానా ఇబ్రహీం, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## మొక్కజొన్న తోటలను పరిశీలించిన కరీంనగర్ శాస్త్రవేత్తలు

### డా. బి రాంప్రసాద్, డా. ఇ. రజనీకాంత్.

**మల్లాపూర్ ఆగస్టు04 (జనంసాక్షి)**

మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో మొక్కజొన్న పరిశోధన స్థానం కరీంనగర్ శాస్త్రవేత్తలుడా. బి రాంప్రసాద్, డా. ఇ. రజనీకాంత్ మొక్కజొన్న పంటను పరిశీలించరు . గత వారంలో కురిసిన అధిక వర్షాల వలన మండలం లో చాలా చోట్ల మొక్కజొన్న పంట వడలిపోవడం జరిగింది. మొక్కజొన్నలో అక్కడక్కడా ఎండిపోవడం గమనించడం జరిగింది. ఇది భూమిలో ఉండే శీలింద్రం వలన వస్తుంది. దీని నివారణకు గాను ప్రొపికొనోజోలు 2ఎశ్రీ మూడు రోజుల తర్వాత్ వాలిడోమైసిన్ 2ఎశ్రీ ఒక లీటర్ నీటికీ కలిపి మొక్క మొదల్లు తడిచేలా వేర్లదగ్గర పిచికారి చేసుకోవాలి. తర్వాత మూడు రోజులకు 19.19.19 ను 10 ఐతీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. వారి వెంట వ్యవసాయ అధికారి లావణ్య సర్పంచ్ శంకరమ్మ రైతులు కంది రవీందర్ గడ్డం రాజు రాకేష్ తదితరులు ఉన్నారు.

## చిట్టాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఆషాడ బోనాలు గోరింటాకు వేడుకలు..

**మల్లాపూర్,ఆగస్టు04(జనంసాక్షి)**

మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలోనిలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారంవారం ఆషాడ మాసం సందర్భంగా బోనాలు గోరింటాకు వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ వేషాధారణలో ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా బోనాల పండుగ ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు :మిల్కిర్ రెడ్డి, ఉపాధ్యాయులు : ః.వెంకటరమణ, ఐ.భూమేశ్వర్, ముజబీర్ తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఇన్‌చార్జి జిల్లా ట్రెజరీ అధికారి కె. రమేష్

**పెద్దపల్లి,ఆగస్టు 04(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా ట్రెజరీ కార్యాలయంలో సహాయ ట్రెజరీ అధికారి (ఏటీఓ)గా విధులు నిర్వహిస్తున్న కె.రమేష్‌కు ఇన్‌చార్జి జిల్లా ట్రెజరీ అధికారి (డీటీఓ)గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించబడిన సందర్భంగా మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి జిల్లా ట్రెజరీ అధికారి కె. రమేష్ జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం జిల్లా ట్రెజరీ కార్యాలయ నిర్వహణ, ప్రభుత్వ ఆర్థిక లావాదేవీల నిర్వహణ, ప్రజలకు మెరుగైన సేవలందించే అంశాలపై స్వల్పంగా చర్చించారు.

# ప్రత్యేక అవసరాల పిల్లలకు మెరుగైన విద్య అందించాలి

## కలెక్టర్ కోయ శ్రీహర్ష

**- ప్రతి విద్యార్థికి దివ్యాంగ పెన్షన్, ఆధార్ కార్డు, క్రమబద్ధమైన హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలి**

**- క్యాడర్ ప్రత్యేక పాఠశాల నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి,ఆగస్టు 04(జనంసాక్షి) :
జిల్లాలో ప్రత్యేక అవసరాల పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో క్యాడర్ ప్రత్యేక పాఠశాల నిర్వహణపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక అవసరాల పిల్లల కోసం క్యాడర్ ప్రత్యేక పాఠశాలను 2025 డిసెంబర్ 1న ప్రారంభించినట్లు తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో 45 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, ఈ సంఖ్యను త్వరలోనే 100కు పెంచే లక్ష్యంతో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించి వారందరినీ క్యాడర్ ప్రత్యేక పాఠశాలలో చేర్పించేలా గ్రామ, మండల స్థాయిలో చర్యలు చేపట్టాలని సూచించారు.పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి దివ్యాంగుల పెన్షన్ అందేలా చూడాలని, ఇప్పటివరకు పెన్షన్ మంజూరు కాని విద్యార్థులు ఎవరైనా ఉంటే వెంటనే అవసరమైన చర్యలు తీసుకుని వారికి పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి విద్యార్థికి ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండేలా చూడాలని, ఆధార్‌లో ఏవైనా తప్పులు లేదా సవరణలు అవసరమైతే వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రత్యేక అవసరాల పిల్లల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం తల్లిపాల వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్,సీడీపీఓ అలేఖ్య,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





## ప్రజా యుద్ధనౌక గద్దర్ మూడవ వర్ధంతి సభను విజయవంతం చేయండి

**- కరపత్రం ఆవిష్కరించిన ప్రజా సంఘాల నాయకులు**

**పెద్దపల్లి,ఆగస్టు 04(జనంసాక్షి) :**
ప్రజాకవి, విప్లవ గాయకుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ మూడవ వర్ధంతి సందర్భంగా ఈనెల 6వ తేదీ సాయంత్రం 4 గంటలకు హైదరాబాదు రవీంద్ర భారతిభవన్లో గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్ధంతి సభ నిర్వహించనున్నట్లు దళిత లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడీ సుదర్శన్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య లు తెలిపారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రం బస్టాండ్ వద్ద పోస్టర్ ఆవిష్కరణ చేసారు. గద్దర్ ఆశయాలు, ఆయన ప్రజా ఉద్యమాలకు అందించిన సేవలు, సాహిత్య వారసత్వంపై ప్రముఖులు ప్రసంగించనున్నట్లు వెల్లడించారు. ప్రజాసంఘాల నాయకులు, కళాకారులు, మేధావులు, గద్దర్ అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.గద్దర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా చైతన్య మార్గాన్ని భావితరాలకు చేరవేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.సభకు ప్రజలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం,దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడీ సుదర్శన్,తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య,తెలంగాణ ఉద్యమకారుల (జె ఎ సి)రాష్ట్ర నాయకులు ఆంజనేయులు,ప్రజా సంఘాల నాయకులు శ్రీపతి రాజగోపాల్,గూళ్ల రాజు,కె.రాజు,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలతో రైతులకు అధిక లాభాలు

**- మండల ఉద్యానవన విస్తరణ అధికారి బి. రాము**

**పెద్దపల్లి,ఆగస్టు 04(జనంసాక్షి) :**



పెద్దపల్లి మండలం లోని రాఘవాపూర్, పెద్ద బొంకూర్ శివార్లలోని పామాయిల్, బీర,కీరదోస,కూరగాయ తోటలను మండల ఉద్యాన విస్తరణ అధికారి బి.రాము పరిశీలించారు.ముఖ్యంగా రైతులు పంట మార్పిడి చేపట్టాలని వరి,పత్తి,మొక్కజొన్న పంటలకి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్లు,పామాయిల్ తోటలు,పూల తోటలు సాగు చేపట్టాలని ఉద్యాన విస్తరణ అధికారి బి.రాము అన్నారు.ఉద్యాన పంటలైన పామాయిల్ తోటలకు,డ్రిప్, స్ప్రింక్లర్,డ్రిప్,పండ్ల తోటలకు,కూరగాయలకూ సంబంధించి అమలులో ఉన్న అన్నీ పథకాల ప్రయోజనాలు/రాయితీలు పొందెందుకు తప్పకుండా రైతు రిజిస్ట్రీ (పంటల నమోదు) తప్పకుండా చేయాలన్నారు.ఈ మేరకు పంట మార్పిడి విధానం ప్రత్యామ్నాయ పంటల సాగు పై రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు.ఇప్పుడు అనువైన సమయం కాబట్టి పామాయిల్ తోటలు నాటుకోవచ్చు.పంట మార్పిడి తో రైతులకు ఆదాయ మార్గాలు ఏర్పడతాయాని,మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.బోర్ల కింద బావులా కింద డ్రిప్ తో ఉద్యాన పంటలైన కూరగాయలు,పండ్లు,పామాయిల్ తోటలు సాగు చేయాలన్నారు.ఫార్మ్ పాండ్స్ 100% సబ్సిడీతో ఉందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూరగాయల సాగులో మేలైన మల్చింగ్ పద్ధతిలో సాగు చేయాలన్నారు.వారితో పాటు సర్పంచ్ కలువల తిరుపతి ఉద్యానవన రైతులు అడిచర్ల శంకరయ్య,రాజేశం, తిరుపతి వంశీ,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఆటో జేఏసీ సుల్తానాబాద్ మండల అధ్యక్షునిగా తాడూరి రమేష్ ఎన్నిక



**సుల్తానాబాద్,ఆగస్టు 04(జనంసాక్షి) :**
ఆటో జేఏసీ మండల స్థాయి సమావేశం జిల్లా కన్వీనర్ ఎనగందుల నాంపల్లి అధ్యక్షతన జరుగగా, ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ఇన్చార్జి జేరుపోతుల కుమార్ హాజరయ్యారు.అనంతరం ఆటో జేఏసీ మండల కమిటీ అధ్యక్షునిగా మండలంలోని రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన తాడూరి రమేష్ ను ఏకగ్రీవంగా అందరి సమక్షంలో ఎన్నుకున్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన తాడూరి రమేష్ మాట్లాడుతూ, రాష్ట్ర కమిటీ ఇచ్చే ఆదేశాల మేరకు మండలంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పిలుపునిచ్చారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ మేరకు,ఆటో సంక్షేమ బోర్డు, 12 వేల రూపాయల హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని తాడూరి రమేష్ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న,సీఎం రేవంత్ రెడ్డి ఆటో కార్మికులను పట్టించుకోకపోవడంతో, ఆటో కార్మికులు బజారున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చిన విధంగా ఆటో డ్రైవర్లకు 12,000ల రూపాయలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో 23 గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కేరళ మోడల్ హై స్కూల్ విద్యార్థులు ఎంపిక

**- అభినందించిన ప్రిన్సిపాల్ సీజ్జు ఎస్ నాయర్**




**సుల్తానాబాద్,ఆగస్టు 04(జనంసాక్షి) :**
రామగుండం లో పెద్దపల్లి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించగా, అందులో అండర్ 6 విభాగంలో,సాయి అమర్త్య, డి.యశ్నిక, అండర్-8 విభాగంలో, ఓ.శాన్విక ,ఆరాధ్యఅక్షయ, పి విరన్ష్, అండర్-10 విభాగంలో,ఆయాత్ అంజుం,ఎస్ వేదశ్రీ ,అండర్ --12 ,విభాగంలో ఆదిల్ కృష్ణ స్ నాయర్, వి, నిహాస్ గౌడ్ , కె.శృతిక నివాస్,అశ్విక అండర్-16విభాగంలో జి .సాత్విక అండర్ -18 విభాగంలో, కె యశ్వంత్ తదితరులు, మొత్తం 12 మంది విద్యార్థులు మెడల్స్ సాధించారు.వీరుఈ నెల 7 న హనుమకొండలో జరిగే,రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొననున్నట్లు పెద్దపల్లి అథ్లెటిక్స్ సెక్రటరీ కె గట్టయ్య తెలిపారు. వీరిని కేరళ మోడల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సీజ్జు ఎస్ నాయర్,వైస్ ప్రిన్సిపాల్ స్మిత ఎస్ నాయర్,రాజయ్య,కిరణ్,పిటీలు ఎ.అజయ్,రాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఆరవ వార్డులో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

**సుల్తానాబాద్,ఆగస్టు 04(జనంసాక్షి) :**
ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం,సాయికిరణ్ ఆదేశాల మేరకు, అరవ వార్డులో రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి చెత్తాచెదారాన్ని



మున్సిపల్ సిబ్బందిచే శుభ్రం చేయించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఆరో వార్డులో సైడ్ డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్త చధారాన్ని శుభ్రపరిచారు. ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు కౌన్సిలర్ సాయికిరణ్ తెలిపారు.కాంగ్రెస్ యువ నేత ఆరెపల్లి కిరణ్ పనులను పర్యవేక్షించారు.

# మూడు నెలల రేషన్ కోటాను సజావుగా పంపిణీ చేయాలి

## ఈ నెల 15లోపు ఈ-కేవైసీ పూర్తి చేయించాలి:రేషన్ డీలర్లతో సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 04 : జనం సాక్షి ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పంపిణీ వ్యవస్థ (రేషన్ షాపుల) ద్వారా ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మూడు మాసాలకు సంబంధించిన రేషన్ కోటాను ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతోందని అదనపు కలెక్టర్ భుజంగరావు తెలిపారు. చౌక ధరల దుకాణ డీలర్లు మూడు మసాల కోటాను దిగుమతి చేసుకుని వినియోగదారులకు సకాలంలో సన్న బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం ఆయా మండలాల రేషన్ డీలర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భుజంగరావు మాట్లాడుతూ, ఈ నెల (ఆగస్టు) 31వ తేదీ లోపు రేషన్ పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. బియ్యం పంపిణీలో అవకతవకలు, అలసత్వానికి తావిస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వానాకాలం సీజన్‌లో సంభవించే వర్షాలు, వరదలు, నిల్వ సమస్యలు తదితర ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. డీలర్లు సమయపాలన పాటిస్తూ, నిర్ణీత గడువు లోపు పంపిణీని పూర్తి చేయాలని, స్టాక్ బోర్డు తప్పక ప్రదర్శించాలని, బియ్యం తూకంలో తేడా ఉండకూడదని సూచించారు. వినియోగదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, అనుచితంగా ప్రవర్తించే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. స్టాక్ నిల్వలు, వాటి వివరాలతో కూడిన రికార్డులను పక్కాగా నిర్వహించాలని సూచించారు. రేషన్ దుకాణాలకు సకాలంలో బియ్యం నిల్వలు చేరుకునేలా, కార్డు హోల్డర్లకు వారి కోటా మేరకు ఏకకాలంలో మూడు నెలల పంపిణీ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ షాపులకు సరుకులు సక్రమంగా తరలించేలా, బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ-పాస్ యంత్రాలలో ఎక్కడైనా సాంకేతిక సమస్యలు ఏర్పడితే వెంటనే పరిష్కరించేలా చూడాలన్నారు. రేషన్ కోటా కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ-కేవైసీ చేసుకునేలా రేషన్ డీలర్లు చొరవ చూపాలని అదనపు కలెక్టర్ భుజంగరావు సూచించారు. జూలై 31 నాటితో పూర్తయిన గడువును ప్రభుత్వం ఆగస్టు 31 వరకు పొడిగించిందని అన్నారు. ఈ వెసులుబాటును వినియోగించుకుని రేషన్ పొందుతున్న ప్రతి ఒక్కరూ వనఎఇ- చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. గడువు లోపు ఈ-కేవైసీ చేయించుకోకపోతే రేషన్ కోటా నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రేషన్ కార్డు కలిగిన కుటుంబాల్లోని ప్రతి సభ్యుడు ఆగస్టు 15వ తేదీ లోపే తప్పక ఈ-కేవైసీ చేసుకునేలా, తద్వారా అర్హులైన వారు రేషన్ కోటా కోల్పోకుండా రేషన్ డీలర్లు ప్రత్యేక చొరవ చూపాలని అదనపు కలెక్టర్ హితవు పలికారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఏ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, డీ.టీ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల టాపర్ కి నగదు బహుమతి

**పెద్ద కొడప్గల్ ఆగస్టు 04 (జనంసాక్షి):** మండలంలోని కాటేపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని సాబ్లే నందిని పదవ తరగతి ఫలితాలలో 522 మార్కులు సాధించి పాఠశాల టాపర్ గా నిలిచింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్ మంగళవారం ప్రథమ స్థానంలో నిలిచిన నందినిని అభినందిస్తూ తల్లి జేవంతికి 11,000 రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు చక్కగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. చిన్నతనంలోనే కష్టపడి చదివితే భవిష్యత్తులో సంతోషంగా జీవించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారని, వారి కష్టాన్ని వృధా చేయవద్దని తెలిపారు. విద్యార్థుల విజయంలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని గుర్తు చేశారు. విద్యార్థులందరూ నందినిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులు అందరూ 100% ఉత్తీర్ణత సాధించడానికి కృషిచేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తూ ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉన్నారు.

## విద్యార్థులు విద్య,వ్యక్తిత్వ వికాసం పై దృష్టిపెట్టాలి

- ❍ డ్రగ్స్,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- ❍ క్షత్రియ కాలేజీలో అవగాహన కల్పించిన సీఐ సత్యనారాయణ గౌడ్




**ఆర్మూర్,ఆగస్టు 4(జనంసాక్షి):** యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముకని, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండి,విద్య,వ్యక్తిత్వ వికాసం పై దృష్టిపెట్టాలని ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ అన్నారు.మన ఊరు,మన భద్రత,మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో మాదకద్రవ్యాల నివారణ, బాధ్యతాయుతమైన జీవనశైలిపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.మొబైల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించి,సోషల్ మీడియా,ఇతర వ్యర్థమైన అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.ప్రతి నిమిషాన్ని విలువైనదిగా భావించి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతి విద్యార్థి తన జీవిత లక్ష్యంపై పూర్తి ఏకాగ్రత కలిగి ఉండాలని, కెరీర్ నిర్మాణమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.పోటీ పరీక్షలకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధమైతే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సమయపాలన,కష్టపడి చదవడం వంటి మంచి అలవాట్లను పెంపొందించుకొని, సమాజానికి ఆదర్శప్రాయమైన పౌరులుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ అల్జాపూర్ దేవేందర్, కళాశాల ప్రిన్సిపాల్ డా.కట్కం శ్రీనివాస్,హెడ్ కానిస్టేబుల్ విఘ్నేశ్వర్ వారి బృందం,షీ టీమ్ సభ్యులు,వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు,సిబ్బంది,పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.





## ధర్మ పరిరక్షణే లక్ష్యంగా సనాతన ధర్మ జాగృతి మహాసభ

### పాత బాన్సువాడ హనుమాన్ మందిరంలో కరపత్రాల ఆవిష్కరణ

### మహాసభ విజయవంతానికి కమిటీల ఏర్పాటు

**బాన్సువాడ ఆగస్టు 4 (జనంసాక్షి)** బాన్సువాడ పట్టణంలోని పాత బాన్సువాడ హనుమాన్ మందిరంలో ఈ నెల 9న నిర్వహించనున్న సనాతన హిందూ ధర్మ జాగృతి మహాసభకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం సద్గురు మహాదేవ స్వామిజీ ఆధ్వర్యంలో ఘనంగా విడుదల చేశారు. అనంతరం మహాసభ ఏర్పాట్లపై సన్నాహక కమిటీ సమావేశం నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.

ఈ సందర్భంగా సద్గురు మహాదేవ స్వామిజీ మాట్లాడుతూ, ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే ధర్మ జాగృతి మహాసభకు సనాతన ధర్మాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సనాతన ధర్మ పరిరక్షణ, ధర్మ చైతన్యం పెంపొందించడం, సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడమే ఈ మహాసభ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

మహాసభ నిర్వహణలో భాగంగా ప్రచారం, స్వాగతం, వేదిక, రవాణా, సేవా కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. ప్రతి కమిటీ సభ్యుడు బాధ్యతాయుతంగా పనిచేసి మహాసభను విజయవంతం చేయాలని స్వామిజీ సూచించారు.

ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలు సామాజిక, ధార్మిక సంఘాల ప్రతినిధులు, హిందూ

## చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్



**ఆర్మూర్,ఆగస్టు 4(జనంసాక్షి):** చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ ప్రభుత్వాలను, పాలకులను కోరారు.మంగళవారం ఆర్మూర్ పట్టణంలో ఈఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.రానున్న ఆగస్టు 7వ తేదీ నాడు జరగబోయే నేషనల్ హ్యాండ్లూమ్స్ డే సందర్భంగా చేనేత కార్మికులందరికీ శుభాభినందనలు తెలియజేశారు. "దేశవ్యాప్తంగా ఉన్నటువంటి చేనేత కార్మికుల సమస్యలు ఏంటి? వారు చేస్తున్నటువంటి కృషికి సరైన ప్రతిఫలం లభిస్తుందా?" అనే అంశంపైన మాట్లాడారు.ఆర్మూర్,సిరిసిల్ల,రఘునాథపురం, ముంబై,భీవండి ప్రాంతాలతో పాటు ముఖ్యంగా వారణాసిలో చేనేత కార్మికులకు సంబంధించినటువంటి ఎన్నో సమస్యలు ఉన్నాయని,వాటిని పరిష్కరించాలన్నారు.ఆర్మూర్ చుట్టుపక్కల ప్రాంతాల్లో అయితే ఇంతకుముందు చేనేతకు ఉన్నంత ప్రాధాన్యం, ఆదరణ ఇప్పుడు లేకుండా పోయిందన్నారు.ఫలితంగా చేనేత కార్మికులకు సరైన ఉపాధి దొరకక,సరైన జీతభత్యాలు,గుర్తింపు కార్డులు లేక పెన్షన్స్ లేక చాలా ఇబ్బంది పడుతున్నట్టు తెలుస్తోందన్నారు.అందువల్ల ఆగస్టు 7వ తేదీ నాడు చేనేత దినోత్సవం రోజున ప్రభుత్వాలు,పాలకులు శ్రద్ధ వహించి చేనేత కార్మికుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. అలాగే ప్రజలు చేనేత దుస్తులను కొనుగోలు చేసే కార్మికులను ప్రోత్సహించాలని కోరారు.చేనేత కార్మికులకు నేరుగా ఆర్థిక భరోసా కల్పించే పథకాలను ప్రభుత్వాలు అమలు చేయాలన్నారు.చేనేత వస్త్రాలకు ఆన్లైన్ మార్కెటింగ్ చేయడంతో పాటు గ్లోబల్ ప్రచారం కల్పించాలన్నారు.ప్రజలందరూ చేనేత కార్మికులను చేనేత పరిశ్రమలను ప్రోత్సహించాలని మరోసారి విజ్ఞప్తి చేశారు.చేనేత కార్మికులను కాపాడుకుందాం అన్నారు.

# రాజేందర్ రెడ్డి ఆత్మహత్యపై ఎట్టకేలకు స్పందించిన ఎమ్మెల్యే..

○డబ్బులిస్తే నా భర్త తిరిగి వస్తాడా?..మృతుడి భార్య..

○మీ కుటుంబానికి అన్నలా తోడుంటా..న్యాయం చేస్తా ఎమ్మెల్యే కవ్వంపల్లి హామీ..

○ఆలస్యంగా స్పందించడంపై వెల్లువెత్తుతున్న విమర్శలు..

○నిందితుల కోసమా..?బాధితుల కోసమా..?

**తిమ్మాపూర్ న్యూస్,ఆగస్టు 04(జనంసాక్షి )**
కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం లోని గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామంలో సంచలనం లేపిన రాజేందర్ రెడ్డి ఆత్మహత్య మృతి ఘటనపై పలు మీడియా కథనాలు,విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఎట్టకేలకు స్పందించారు.ఆదివారం రోజున ఆయన మృతుడు రాజేందర్ రెడ్డి నివాసానికి వెళ్ళి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.రాజేందర్ రెడ్డి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**"డబ్బులిస్తే నా భర్త తిరిగి వస్తాడా..?**
ఎమ్మెల్యే పరామర్శకు వచ్చిన సమయంలో మృతుడు రాజేందర్ రెడ్డి భార్య తీవ్ర భావోద్వేగానికి గురై ఎమ్మెల్యేను ప్రశ్నించారు. “డబ్బులిస్తే నా భర్త తిరిగొస్తాడా? ఆరోజు మా ఆయన చేసిన ఫోన్ కాల్ లిఫ్ట్ చేసి ఉంటే ఈ రోజు ఈ దారుణం జరిగి ఉండేది కాదు కదా!” అని కన్నీరుమున్నీరయ్యారు.

**నీ కుటుంబానికి ఒక అన్నలా తోడుగా ఉంటాను.**
మీ కుటుంబానికి జరిగిన లోటును,నీ బాధను ఎవరూ తీర్చలేరు.జరిగిన సంఘటన చాలా దురదృష్టకరం. నీకు ఒక అన్న లెక్క తోడుగా ఉంటాను.రాజేందర్ రెడ్డి కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా చూస్తాను” అని హామీ ఇచ్చారు. అలాగే పిల్లల భవిష్యత్తుపై కీలక ప్రకటన చేశారు.మృతుడు రాజేందర్ రెడ్డి పిల్లలకు తాను అండగా ఉంటానని,వారి చదువుల ఖర్చులు మొత్తం తానే భరిస్తానని ఎమ్మెల్యే సత్యనారాయణ హామీ ఇచ్చారు.

**బిజీ బిజీగా ఎమ్మెల్యే..ఇన్ని రోజులకు స్పందించడానికి కారణమేంటి..?**
రాజేందర్ రెడ్డి ఆత్మహత్యాయత్నం చేసినప్పటి నుండి,మరణించినంత వరకు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో బిజీ బిజీగా గడిపిన ఎమ్మెల్యే కవ్వంపల్లి,ఇన్ని రోజుల తర్వాతే పరామర్శకు రావడంపై పలు అనుమానాలు, విమర్శలు వ్యక్తమవుతున్నాయి.రాజేందర్ రెడ్డి మరణించి ఇన్ని రోజులైనా స్పందించకపోవడానికి అసలు కారణాలేంటి..?నిందితులకు హైకోర్టులో బెయిల్ తిరస్కరించడం వల్లే ఎమ్మెల్యే ఈ నిర్ణయం తీసుకున్నారా.??ఈ పరామర్శ నిందితులను కాపాడేందుకా? లేక నిజంగా బాధితులకు న్యాయం చేయడానికేనా..?అని ?అనే విమర్శలు నియోజకవర్గ ప్రజల్లోనూ,రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ఏది ఏమైనప్పటికీ, ఒక నిండు ప్రాణం బలికావడంపై బాధితురాలి ప్రశ్నలు,ప్రజాప్రతినిధుల బాధ్యతను, సమాజంలోని మూలాలను ఆలోచింపజేస్తున్నాయి. ఇచ్చిన హామీ మేరకు రాజేందర్ రెడ్డి కుటుంబానికి నిజమైన న్యాయం జరుగుతుందో లేదో వేచి చూడాల్సిందే..





## భారీ వర్షాల సమయంలో ప్రజలకు సేవలందించిన పోలీసు సిబ్బందిని అభినందించిన పోలీస్ కమిషనర్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 04 జనంసాక్షి**
టౌన్ – 6 పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అల్ రెహమాన్ హోటల్ నుండి నిజాం ప్యాలెస్ ఫంక్షన్ హాల్ వరకు గల బోధన్ వెళ్లే ప్రధాన రహదారిపై భారీగా వరద నీరు నిలిచి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఈ పరిస్థితుల్లో టౌన్ 6 ఎస్.ఐ కే సందీప్ ఆదేశాల మేరకు డి జక్రయ్య , ఏఎస్ఐ డి. సాయిబాబా ఎ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ హుటాహుటిన స్పందించి , ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ను సమర్థవంతంగా నియంత్రించారు. డ్రైనేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో నీటి ప్రవాహం నిలిచిపోవడం గమనించిన సిబ్బంది , సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసి జేసీబీల సహాయంతో డ్రైనేజీలను ఉదయం నుండి సాయంత్రం వరకు పూర్తిగా శుభ్రం చేయించారు. పనులు పూర్తయ్యే వరకు అక్కడే ఉండి పర్యవేక్షిస్తూ ,రహదారులపై నీరు త్వరగా తొలగేలా చర్యలు చేపట్టారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అత్యంత అంకితభావంతో విధులు నిర్వహించిన టౌన్ 6 పోలీసు సిబ్బందిని పోలీస్ కమిషనర్ కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హాల్ యందు వారి సేవలను కొనియాడుతూ ఏ.ఎస్.ఐ డి. జక్రయ్య, ఎ.ఆర్.హెచ్.సి బి. సాయి బాబా 491 లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఐపీఎస్ శాలువాల తో ప్రత్యేకంగా సత్కరించి అభినందిస్తూ ప్రశంసించడం జరిగింది. ఇదే సేవాస్ఫూర్తితో భవిష్యత్తులో కూడా ప్రజలకు అండగా నిలవాలని సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ , ప్రకృతి వైపరీత్యాలు లేదా అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు , ఆస్తులను కాపాడటంలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడం అభినందనీయమని , ప్రజాసేవే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నిజామాబాద్ ఎ.సి.పి ప్రకాష్ యాదవ్ ,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి ,టౌన్ 6 ఎస్సై సందీప్ తదితరులు పాల్గొనడం జరిగింది.






## ఇందల్వాయి మండలంలో ఎస్సై బి. సుమలత అవగాహన కార్యక్రమం

**ఇందల్వాయి ( జనంసాక్షి)**
ఇందల్వాయి మండల కేంద్రంలోని దొనకల్ గ్రామపంచాయతీ పరిధిలో ఈరోజు పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి. సుమలత ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామస్థులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు.రోడ్డుపైకి చిన్నారులను ఒంటరిగా పంపకూడదని, పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ వారి సూచనలు పాటించాలని ఆమె సూచించారు. అలాగే గ్రామంలో ఎవరైనా చిన్నారులను తీసుకెళ్లే ప్రయత్నం చేసినా లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రోహిత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని పోలీసు శాఖ సూచనలను ఆసక్తిగా విన్నారు. గ్రామంలో ప్రజల భద్రత, చిన్నారుల రక్షణపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ సేవలు

**తల్లిదండ్రులకు వ్యాయామాలపై అవగాహన కల్పించిన ఫిజియోథెరపిస్ట్ అరుణ్ కుమార్**

**నిజాంసాగర్, జూలై 31 ( జనంసాక్షి)**
నిజాంసాగర్ మండల విద్యా వనరుల కేంద్రం (ఓఖీఅ)లో శుక్రవారం దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపిస్ట్ అరుణ్ కుమార్ విద్యార్థులకు అవసరమైన చికిత్సలు అందించడంతో పాటు, వారి తల్లిదండ్రులకు ఇంటి వద్ద పిల్లలకు చేయించాల్సిన వ్యాయామాలు, వాటి ప్రాముఖ్యత, సరైన విధానాలపై అవగాహన కల్పించారు.దివ్యాంగ విద్యార్థుల శారీరక అభివృద్ధికి క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయించడం ఎంతో అవసరమని ఆయన వివరించారు. తల్లిదండ్రులు నిత్యం పిల్లలకు సూచించిన వ్యాయామాలు చేయించడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం భాస్కర్, ఫిజియోథెరపిస్ట్ అరుణ్ కుమార్, ఎంఐఎస్ రాజు, ఐఆర్టీలు సునీల్ కుమార్, చిన్న సాయిలు, కార్యాలయ సిబ్బంది పంచాక్షరి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### 16వ ఆర్థిక సంఘ నియమ నిబంధనలో

## భాగంగా గ్రామ పంచాయతీ సమావేశం

**భూషణరావుపేట లో గ్రామసభలో పలు అంశాలపై సర్పంచి మహేందర్ చర్చ**



**కథలాపూర్ ఆగస్టు 4 (జనం సాక్షి)**
కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట గ్రామంలో మంగళవారం రోజున గ్రామసభలో గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ ఏఈఓ హరీష్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఈగలు మరియు దోమలు ఎక్కువగా ప్రబలి ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంటుందని కావున ప్రజలు వారి వారి ఇంటి చుట్టుపక్కల మురికి నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే చెత్తను నాలుగు రకాలుగా విభజించారు ఒకటి సానిటరీ సానిటరీ చెత్త అనగా మందులు, సిరంజులు వంటి చెత్తను వేరుగా, అలాగే తడి, మరియు పొడి చెత్తను వేరువేరుగా, ప్రత్యేక జాగ్రత్త చెత్త, ఇందులో పురుగుమందు డబ్బాలు పెయింటింగ్ డబ్బాల వంటి వాటిని వేరువేరుగా వేయాలని తెలిపారు, వాటిని గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ప్రతి వార్డులో సేకరిస్తారని తెలిపారు,

మరియు సూపర్ ఏలినేనో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడతాయని ప్రతి ఒక కుటుంబం ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని అట్టి ఇంకుడు గుంతలకు ప్రభుత్వం నిధులు అందిస్తుందని, ప్రస్తుతానికి నాలుగు రకాల ఇంకుడు గుంతల విధానం అందుబాటులో ఉందని ఎవరైనా సరే ఇంకుడు గుంతల నిర్మాణానికి సంబంధించిన ఎటువంటి అనుమానాలు అపోహలు ఉన్న అలాగే నిర్మించుకోవడానికి సిద్ధంగా ఉన్న యెడల తమను సంప్రదించ వలసిందిగా వారు తెలియజేశారు,

అనంతరం గ్రామంలోని పలు వార్డులకు సంబంధించిన వార్డు మెంబర్లు తమ వార్డులలోని సమస్యలను గ్రామసభ వేదికగా సర్పంచ్ కి విన్నవించారు,

ఎనిమిదవ వార్డు సభ్యుడు పుల్ల ప్రశాంత్ వార్డులోని సమస్యలను తెలుపుతూ తమ వార్డులో డ్రైనేజీ నిర్మాణం అలాగే సిసి రోడ్ నిర్మాణం అవసరమై ఉన్నదని మరియు కరెంటు పోల్ పవర్ సప్లై సమస్యలు ప్రధానంగా ఉన్నవని వాటిని పరిష్కరించాలని కోరారు, అలాగే గ్రామంలో డబల్ రోడ్డు నిర్మాణం పరిస్థితిని వివరాలు అడిగారు,మరియు

డ్రైనేజీ నిర్మాణం తో పాటు నూతన సిసి రోడ్ అవసరమై ఉన్నదని, అలాగే ఏళ్ల నాటి పురాతన మైన శిథిలావస్థలో ఉన్న ఇంటి గోడల తో ప్రమాదం పొంచి ఉన్నదని గ్రామ సభ దృష్టికి తీసుకువచ్చారు. మాట్లాడుతూ తమ వార్డులో డ్రైనేజీ నిర్మాణం అలాగే ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కోరారు,

నూతన డ్రైనేజీ నిర్మాణం అలాగే పేరుకుపోయిన చెత్తను శుభ్రపరచుట రోడ్ల వెంబడి ఉన్న గడ్డిని శుభ్రపరచుట తోపాటు బ్లీజింగ్ పౌడర్ పిచికారి,దోమల మందు పిచికారి చేయవలసిందిగా, అలాగే గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో సిబ్బంది కొరత ఉన్నందున గ్రామ పాలకవర్గం నుండి తమ వంతుగా సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరారు, దానికి సర్పంచ్ స్పందిస్తూ త్వరలోనే గ్రామంలో నోటిఫికేషన్ వేస్తామని ఆసక్తి గలవారు సంప్రదించవలసినదిగా తెలిపారు.ఈ గ్రామసభ కార్యక్రమంలో వి బి జి రామ్ జి సిబ్బంది జిన్నా ఆంజనేయులు, ఆశా వర్కర్ కారంగుల రాజ్యలక్ష్మి, పి ఏ సి ఎస్, సి ఇ ఓ విజయ్,సి, ఏ బతినీ లావణ్య,వి డి సి సభ్యుడు వేల్పుల సాయబు, లతోపాటు పలువురు గ్రామస్తులు యువకులు ఇట్టి గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పర్యటకుల ఆకర్షిస్తున్న శ్రీ జానకి బాయ్ చెరువు

**ఇందల్వాయి జనం సాక్షి**

మండలంలోని సిర్నాపల్లి అటవీ ప్రాంతంలో శ్రీ జానకి బాయ్ చెరువు అలుపారడంతో ప్రకృతి ప్రేమికులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు సిర్నాపల్లి అటవీ ప్రాంతంలో పెద్ద విస్తరణలో ఉన్న ఈ చెరువు వర్షాకాలంలో రూపం మార్చుకొని అద్భుతమైన జలపాతాన్ని తలపిస్తుంది ఎంతో ఎత్తు నుంచి దారాలు పర్యటకులకు మంత మిత్రులను చేస్తాయి చెరువు నిండి అలుగు పారడంతో విషయం తెలుసుకున్న జిల్లా పర్యటక ప్రేమికులు ఎంత ఉత్సాహంగా పెద్ద సంఖ్యలు తరలివస్తున్నారు.

# విద్యుత్ సేవలు వేగవంతం చేయాలి..

### కరీంనగర్ సర్కిల్ సమీక్షలో అధికారులకు ఆదేశాలు







**కరీంనగర్ టౌన్, ఆగస్టు 4, ( జనం సాక్షి)**

కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో చీఫ్ ఇంజనీర్ (హెచ్ఆర్డీ) కే. మాధవరావు, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్. రవీందర్ విద్యుత్ సేవల మెరుగుదలపై అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. 11 కేవీ విద్యుత్ స్తంభాలకు జీఐఎస్ ఆధారంగా డిజిటలైజేషన్ పూర్తి చేయాలని, వ్యవసాయ, కొత్త విద్యుత్ కనెక్షన్లను ఆలస్యం లేకుండా మంజూరు చేయాలని సూచించారు.ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్ పనులు పూర్తయిన వెంటనే వర్క్ ఆర్డర్లు క్లోజ్ చేయాలని, నాన్-ఐఆర్డీఏ మీటర్ల స్థానంలో ఐఆర్డీఏ మీటర్లను వేగంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే 'ప్రజాబాట' కార్యక్రమంలో ప్రజల సమస్యలను అదే రోజు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, 1912 ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్ వైఫల్యాలను తగ్గించడంతో పాటు 11 కేవీ, 33 కేవీ లైన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.సమావేశానికి ముందు లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 40 మంది విద్యుత్ శాఖ ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాతలను లయన్స్ క్లబ్ ప్రతినిధులు అభినందించారు. సమావేశంలో వివిధ విభాగాల అధికారులు, ఇంజినీర్లు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు పూర్తయ్యాకే డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పంపిణీ చేయాలి

### డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు



- ◆ప్రతి బ్లాక్‌కు రెండు లిఫ్టులు ఏర్పాటు చేయాలి
- ◆నిర్వహణ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి ఐదేళ్ల పాటు ప్రత్యేక అధికారిని నియమించాలి

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 4 (జనంసాక్షి):**

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని చింతకుంటలో నిర్మాణంలో ఉన్న 668 డబుల్ బెడ్రూమ్ ఇండ్లను పూర్తిస్థాయి మౌలిక వసతులతో సిద్ధం చేసిన తర్వాతే లబ్ధిదారులకు కేటాయించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు డిమాండ్ చేశారు.మంగళవారం డబుల్ బెడ్రూమ్ ఇండ్లను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, వీధి దీపాలు, లిఫ్టులు తదితర మౌలిక సదుపాయాలు పూర్తి చేసిన అనంతరమే ఇండ్ల పంపిణీ చేపట్టాలన్నారు. పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రూ.20 నుంచి రూ.25 కోట్ల నిధులు విడుదల చేయాలని కోరారు.ప్రతి బ్లాక్‌లో 84 ఫ్లాట్లు ఉన్నందున ఒక్క లిఫ్ట్ సరిపోదని, తప్పనిసరిగా రెండు లిఫ్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. పేదలు నిర్వహణ ఖర్చులు భరించలేరని, అందుకే కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి కనీసం ఐదేళ్ల పాటు లిఫ్టులు, ఇతర నిర్వహణ బాధ్యతల కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని కోరారు.సొంత స్థలం లేని పేదల కోసం కూడా నగరానికి సమీపంలోని ప్రభుత్వ భూముల్లో బహుళ అంతస్తుల డబుల్ బెడ్రూమ్ గృహాలను నిర్మించాలని, దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యాదగిరి సునీల్ రావు డిమాండ్ చేశారు.

## కేశవపట్నం గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

**శంకరపట్నం, ఆగస్టు 4 జనం సాక్షి**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం లక్ష్యంగా నూతన కమిటీ బాధ్యతలు చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు.నూతన కమిటీలో గ్రామ అధ్యక్షుడిగా గుర్రం శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా బాడిషే కృష్ణకాంత్, మొలంగూరి శివకుమార్, ప్రధాన కార్యదర్శులుగా న్యాలం వీరస్వామి, వంగ సత్యనారాయణ, కార్యదర్శిగా గాజుల మల్లయ్య ఎన్నికయ్యారు.అలాగే ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా బొజ్జ శ్రీకాంత్, బీసీ సెల్ అధ్యక్షుడిగా చల్ల రాజ్ కుమార్, యూత్ టౌన్ అధ్యక్షుడిగా పుల్లెల ప్రశాంత్ గౌడ్, మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా ఎండి. రియాజ్, కిసాన్ సెల్ అధ్యక్షుడిగా కొత్తపల్లి మహేందర్ బాధ్యతలు చేపట్టారు.కార్యవర్గ సభ్యులుగా బండారి రాజు, రాయి కృష్ణమూర్తి, మొలంగూరి భిక్షపతి, రాచర్ల మల్లేశం, మార్క సత్యయ్య, అభిద్, పెరంబుదూర్ వేణుగోపాల్, మ్యాకల పరమేష్, మ్యాకల శంకర్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన కమిటీ సభ్యులందరూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి గ్రామాభివృద్ధి, ప్రజాసేవే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

### ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా తాత్కాలిక వంతెన

## పనులు పూర్తి చేయాలి : కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధిఆగస్టు 4 (జనం సాక్షి):** లింగంపేట మండలం లింగంపల్లి కుర్దు గ్రామం వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న తాత్కాలిక వంతెన పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వంతెన పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా, భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా బలమైన నిర్మాణ ప్రమాణాలు పాటించాలని సూచించారు.మరమ్మతు పనులు పూర్తయ్యే వరకు గ్రామస్తుల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పోలీసు మరియు సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వరద ప్రభావిత ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని పేర్కొన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ సూచించారు.ఈ పరిశీలనలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాజేశ్ చంద్ర, ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ)తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





## సింగితం రిజర్వాయర్‌కు పోటెత్తిన వరద..

### తుర్క చెరువు అలుగు రోడ్డును పరిశీలించిన ఆర్డీవ

**నిజాంసాగర్, ఆగస్టు 4 (జనం సాక్షి):**



కుండపోత వర్షాల నేపథ్యంలో మహమ్మద్‌నగర్ మండలంలోని సింగితం రిజర్వాయర్‌కు భారీగా వరద నీరు చేరింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రమేష్ యాదవ్ నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి రిజర్వాయర్‌ను పరిశీలించి వరద పరిస్థితిని సమీక్షించారు.అదే సమయంలో బాన్సువాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి సింగితం రిజర్వాయర్‌ను సందర్శించి, వరద నీటి ప్రవాహ ఉధృతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం తుంకిపల్లి గ్రామ శివారులోని తుర్క చెరువు అలుగు రోడ్డుపై నుంచి వరద నీరు ప్రవహించడంతో గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆర్డీవో స్థానిక అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి తుర్క చెరువు వద్ద వరద పరిస్థితిని పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తుంకిపల్లి గ్రామ సర్పంచ్ కుమ్మరి రాములు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గడువులోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలి : కలెక్టర్ బి. సత్యప్రసాద్

○వాల్గొండ గ్రామంలో రూ. 3 కోట్లతో పుష్కర ఘాట్లు, రహదారి నిర్మాణం..
○పలు అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్..



**మల్లాపూర్, ఆగష్టు 4( జనంసాక్షి)**
మల్లాపూర్ మండల పాత ధామ్ రాజ్ పల్లి గ్రామంలో నిర్మాణ దశలో కొనసాగుతున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను మరియు వాల్గొండ గ్రామంలో చేపట్టబోయే రూ. 3 కోట్లతో రహదారి పనులను సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం పరిశీలించారు.
పాత దామరాజపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం పనులను నాణ్యతతో వేగవంతం పూర్తి చేయాలని నిర్ధాశించిన గడువు లోపు వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.
వాల్గొండ గ్రామంలో ఇతర అభివృద్ధి పనులతో పాటు ఆర్ అండ్ బి రహదారి మీదుగా శ్రీ త్రికూట రామలింగేశ్వర స్వామి ఆలయం వరకు, అక్కడి నుండి గోదావరి నది వరకు రూ.3 కోట్ల అంచనా వ్యయంతో రహదారి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే ఆలయానికి రానున్న పుష్కరాలకు వచ్చే భక్తులు, స్థానిక రైతులు, గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, పర్యాటకాభివృద్ధికి కూడా దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.
గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, చేపట్టే ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, ఈ ఈ పి ఆర్ లక్ష్మణ్ రావు, తహసీల్దార్ రాంచందర్, ఎంపిడివో శ్రీకాంత్, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## డ్రోన్ స్ప్రేయర్ సంఘ రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

**మల్లాపూర్,ఆగస్టు04 (జనంసాక్షి):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మల్లాపూర్ నందు మంగళవారం డ్రోన్ స్ప్రేయర్ నీ సంఘ అధ్యక్షులు వేంపేట నర్సారెడ్డి ప్రారంభించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇట్టి డ్రోన్ సర్వీస్ నీ సంఘ పరిధిలో గల రైతులందరూ ఉపయోగించుకోవాలని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో సంఘ కార్యదర్శి పాదం భూమేష్ సంఘ డైరెక్టర్లు కొత్తూరి నారాయణ, బోయిన కొండయ్య , రైతులు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



## టి - వర్క్స్ క్రీడల్లో గుంజపడుగు జెడ్పీహెచ్ఎస్‌కు ఓవరాల్ చాంపియన్‌షిప్

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా విజేతలకు బహుమతుల ప్రదానం

**మంథని, ఆగస్టు 04 ( జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లామంథని పట్టణంలో టి ఫైబర్, డ్రీమ్ స్టార్ట్ రైస్ ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహించిన టి వర్క్స్ క్రీడా పోటీల్లో గుంజపడుగు జడ్పీ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) విద్యార్థులు సత్తా చాటారు. వివిధ క్రీడాంశాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి గ్రౌండ్ గేమ్స్ విభాగంలో మండల ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. విద్యార్థులు కబడ్డీ, ఖో-ఖో, క్యారమ్స్, చెస్ పోటీల్లో విజేతలుగా నిలిచి పాఠశాలకు కీర్తి తీసుకొచ్చారు. పోటీల ముగింపు సందర్భంగా శ్రీలక్ష్మి భారతి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, మండల విద్యాధికారి దాసరి లక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ సమ్మయ్య, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు విజేత విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాల విద్యార్థులు సాధించిన ఈ విజయం గుంజపడుగు గ్రామానికి గర్వకారణంగా నిలిచిందని వారు పేర్కొన్నారు.

## బోధన్ రోటరీ క్లబ్ ప్రతినిధులు పేద విద్యార్థులకు ఉచిత సైకిళ్లను అందించడం అభినందనీయం



**బోధన్, ఆగస్టు 4 (జనంసాక్షి) :**
బోధన్ రోటరీ క్లబ్ వారు నిత్యజీవితంలో వివిధ వ్యాపారాలు వ్యవసాయ పనులు చేసుకుంటూ కష్టపడి వారు సంపాదించిన దాంట్లో వారి కోసమే కాకుండా సమాజానికి కొంత సేవ చేయడానికి ముందుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న బాలికలకు సైకిల్ ఇచ్చి వారిలో నైపుణ్యాన్ని పెంచినందుకు జాడి జమాల్పూర్ గ్రామం తరపున రోటరీ క్లబ్ బోధన్ ప్రతినిధులకు అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఇదేవిధంగా బోధన్ పట్టణము పరిసర గ్రామంలో ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉన్న వారు సామాజిక సేవలో పాల్పంచుకోవాలని కోరుకుంటూ జాడి గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మల్లవరపు సుందర్ రాజు, చిగురుపాటి వెంకటేశ్వరరావు, షేక్ మజర్ అలీ, పులి అంజి , కౌటిల్య కాట్రగడ్డ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా "పద్మశాలి ప్రతిభా పురస్కారాలు - 2026" పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షులు కుందారపు బాపు



**కమాన్ పూర్, ఆగస్టు 04, (జనంసాక్షి) :**
జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కమాన్‌పూర్ మండల పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో "పద్మశాలి ప్రతిభా పురస్కారం - 2026" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కుందారపు బాపు తెలిపారు. ఆగస్టు 7వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు కమాన్‌పూర్ మండలం రొంపికుంట గ్రామంలోని పద్మశాలి భవనంలో ఈ కార్యక్రమం జరుగుతుందని వారు పేర్కొన్నారు. గత ఆరు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి కమాన్‌పూర్ మండల పరిధిలో 10వ తరగతి పరీక్షల్లో 500 పైగా మార్కులు సాధించిన పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నామని తెలిపారు. అదేవిధంగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులకు "ఆత్మీయ సత్కారం" కూడా నిర్వహిస్తున్నామని వివరించారు. చేనేత వృత్తిని గౌరవించడం, పద్మశాలి విద్యార్థులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా, డివిజన్ స్థాయి ప్రముఖ పద్మశాలి నాయకులు హాజరవుతున్నారని చెప్పారు. కావున మండలంలోని పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కుందారపు బాపు కోరారు.

# డిగ్రీ ప్రవేశాలకు చివరి అవకాశం..

## దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్ షెడ్యూల్ విడుదల



కరీంనగర్ టౌన్, ఆగస్టు 4, ( జనం సాక్షి) 2026?27 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న దోస్త్ ప్రక్రియలో చివరి విడత అయిన స్పెషల్ డ్రైవ్ ఫేజ్ షెడ్యూల్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి విడుదల చేసినట్లు ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ తెలిపారు. అడ్మిషన్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ కె. సురేందర్ రెడ్డి, దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్. రామకృష్ణతో కలిసి ఆయన వివరాలు వెల్లడించారు.కళాశాలలో బీఎస్సీ, బీకాం, బీబీఏ, బీఏతో పాటు బీఎస్సీ హెల్త్ కేర్ (ఏఈడీపీ) వంటి కోర్సుల్లో పరిమిత సంఖ్యలో సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో ఆగస్టు 6 నుంచి 11 వరకు రిజిస్ట్రేషన్, ఆగస్టు 6 నుంచి 12 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆగస్టు 14న సీట్ల కేటాయింపు జరగనుండగా, ఎంపికైన విద్యార్థులు ఆగస్టు 14 నుంచి 18 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేసి, ఆగస్టు 17, 18 తేదీల్లో ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో కాలేజ్ కన్ఫర్మేషన్ పూర్తి చేయాలని సూచించారు.డిగ్రీ ప్రవేశాలకు ఇది చివరి అవకాశం కావడంతో ఇప్పటివరకు అడ్మిషన్ పొందని విద్యార్థులు వీలైనన్ని వెబ్ ఆప్షన్లు నమోదు చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రొఫెసర్ కె. రామకృష్ణ కోరారు. సమావేశంలో వైస్ ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, దోస్త్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాఖండ్ మహిళను భద్రంగా గుర్తించిన కరీంనగర్ రూరల్ పోలీసులు



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 4, ( జనం సాక్షి)**
ఉత్తరాఖండ్‌కు చెందిన తప్పిపోయిన మహిళను కరీంనగర్ రూరల్ పోలీసులు భద్రంగా గుర్తించి శక్తి కేంద్రంలో ఆశ్రయం కల్పించారు. ఇరుకుల గ్రామ శివారులో ఒంటరిగా ఉన్న మహిళపై సమాచారం అందడంతో ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని ఆమెను రక్షించారు.
విచారణలో ఆమె ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ఉదమ్ సింగ్ నగర్ జిల్లా ఖాటిమాకు చెందిన రూపా రాథోర్ (35)గా గుర్తించారు. కుటుంబ కలహాల కారణంగా వారం రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయి వివిధ వాహనాల్లో ప్రయాణించి కరీంనగర్‌కు చేరుకున్నట్లు తెలిపింది. బస్సు టికెట్‌కు డబ్బులు లేకపోవడంతో ఇరుకుల గ్రామ సమీపంలో దింపివేసినట్లు వెల్లడించింది.మహిళ ఇచ్చిన వివరాల ఆధారంగా ఆమె కుటుంబ సభ్యులను సంప్రదించగా, ఉత్తరాఖండ్‌లో ఇప్పటికే మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. కుటుంబ సభ్యులు కరీంనగర్‌కు వచ్చి ఆమెను తీసుకెళ్తామని పోలీసులకు సమాచారం ఇచ్చారు. అప్పటి వరకు మహిళను శక్తి కేంద్రంలో సురక్షితంగా ఉంచి, అనంతరం చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

### గ్రామాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన గ్రామ ప్రతినిధులు



**బోధన్, ఆగస్టు 4 (జనంసాక్షి) :**
బోధన్ మండలం బెల్లాల్, అమ్దాపూర్, ఊట్‌పల్లి, రాజీవ్‌నగర్ తండా గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఆయా గ్రామాల కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డికి వివరించారు. ముఖ్యంగా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనుల కారణంగా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను విన్న ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రతినిధులు స్పందిస్తూ, ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి అధికారులకు తగిన సూచనలు చేసిన ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డికి బెల్లాల్, అమ్దాపూర్, ఊట్‌పల్లి, రాజీవ్‌నగర్ తండా గ్రామాల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థుల కుటుంబాలకు అండగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి/జగిత్యాల, ఆగస్టు 4 (జనం సాక్షి):** మల్యాల మండలం వడ్డెర కాలనీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సుశాంత్ (4వ తరగతి), విష్ణు (5వ తరగతి) ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మృతి చెందిన ఘటనపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తీవ్రగ్ర్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అంత్యక్రియలు పూర్తయ్యే వరకు జిల్లా అధికారులను అప్రమత్తం చేసి సహాయక చర్యలను పర్యవేక్షించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఒక్కొక్కరికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం, కుటుంబంలో ఒకరికి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తామని, ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. తక్షణ సాయంగా రూ. 25 వేల నగదు అందజేయడంతో పాటు మృతదేహాల తరలింపునకు అంబులెన్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి తీసుకున్న చర్యలను స్థానికులు అభినందించారు.






## గైర్హాజరైన ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ జిందంకళ

**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 4 (జనంసాక్షి)** మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులు ఎవరైనా బాధ్యతా రాహిత్యాన్ని పాటిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయాన్ని మంగళవారం ఉదయం 10:30 గంటలకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు సమయానుసారంగా కార్యాలయానికి చేరుకుని విధులు ఖచ్చితంగా నిర్వర్తించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించినా, ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తించినా ఉపేక్షించేది లేదన్నారు. అనంతరం వాణిజ్య పన్ను వసూల్ల స్థితిగతులను, టౌన్ ప్లానింగ్ విభాగం ద్వారా అక్రమ కట్టడాలను నివారించేలా చేపడుతున్న చర్యల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు, సిబ్బంది సమయానుకూలంగా విధులకు రాకపోయినా, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా గైరాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

### కళాశాల ప్రిన్సిపాల్ బి.రమేష్

**జమ్మికుంట,ఆగస్టు 04 (జనం సాక్షి):** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మాట్లాడుతూ జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరే విద్యార్థులు డిగ్రీ దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్ - 2 ద్వారా ఈ నెల 11 వ తేదీ వరకు అడ్మీషన్లకు దరఖాస్తుచేసుకోగలరన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరెందుకు వచ్చిన మరో మంచి అవకాశం అని విద్యార్థులు దీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాలలో దాతల సహకారంతో ఉచిత మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్నామన్నారు. ప్యూరీఫైడ్ వాటర్ ప్లాంట్,డిజిటల్ లైబ్రరీ,ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ లు,డిజిటల్ తరగతులు వంటి మెరుగైనా వసతులను ఉన్నాయన్నారు. గత విద్యాసంవత్సరంలో కళాశాలలో 42 మంది విద్యార్థులు వివిధ కంపేనినీలలో ఉద్యోగాలు సాధించారని,మరో 40 మంది విద్యార్థులు వివిధ ఉద్యోగాల శిక్షణకు ఎంపికైయ్యారని పెర్కొన్నారు. అలాగే మరో పది మంది విద్యార్థులు కేంద్రీయ విశ్వ విద్యాలయాలలో పీజీ సీట్లు సాధించడం చాల సంతోషకరమైన విషయమన్నారు. ఈ కళాశాలలో నూతన కోర్సు బీకాం (రిటైల్ ఆపరేషన్) తో పాటు బి ఏ, బీకాం, బీఎస్సీ లలో కంప్యూటర్ కోర్సులు, ఆఫీస్ మేనేజ్మెంట్, డైరీ సైన్స్, క్రాప్ ప్రొడక్షన్ వంటి ఉపాధి కల్పించే మంచి కోర్సులు ఉన్నాయన్నారు. విద్యార్థులు తమ బంగారు భవిష్యత్ కై జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరే ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## పోతన కాలనీలో అంబేద్కర్ సంక్షేమ అభివృద్ధి కమిటీ ఏర్పాటు

**ఎనిమిదవ కాలనీ (జనంసాక్షి )అగస్ట్ 4 :** పోతన కాలనీలో వివిధ కార్మిక సంఘాల నాయకులు, అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ పెద్దలు పాల్గొని అంబేద్కర్ సంక్షేమ అభివృద్ధి కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, పోతన కాలనీ అభివృద్ధి, సంక్షేమం, సామాజిక ఐక్యత లక్ష్యంగా కమిటీ పనిచేస్తుందని తెలిపారు. మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడంతో పాటు యువతలో సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అలాగే కాలనీలో పెండింగ్‌లో ఉన్న లైబ్రరీ నిర్మాణం కోసం సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరిపి, కాలనీ అభివృద్ధికి అవసరమైన ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కమిటీకి గౌరవ అధ్యక్షుడిగా చొప్పదండి దుర్గాప్రసాద్, చీఫ్ అడ్వైజర్‌గా బండ రమేష్ రెడ్డి, అధ్యక్షుడిగా ఆడకారపు చంద్రమౌళి, ఉపాధ్యక్షుడిగా కొత్తపల్లి సదానందం, ప్రధాన కార్యదర్శిగా ఆకునూరి రాజయ్య, సంయుక్త కార్యదర్శిగా పుల్లూరి సంజీవ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా శంకర్ దయాల్ శర్మ, రాజకుమార్, కోశాధికారిగా బొచ్చు శంకర్, కమిటీ సభ్యులుగా నరసింహ, రవి, సలహాదారులుగా రాజారత్నం, ఇరుగు రాళ్ల కృష్ణయ్య పాల్గొన్నారు.
మరిన్ని కమిటీ సభ్యులను త్వరలోనే నియమించి పూర్తి కార్యవర్గాన్ని ప్రకటిస్తామని సమావేశంలో నాయకులు వెల్లడించారు.

## మానేరు వాగు బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయాలి

### బీజేపీ నాయకుల డిమాండ్

### ఆలస్యంతో ప్రజలకు, ప్రభుత్వానికి నష్టం జరుగుతోందని ఆరోపణ



**గంభీరావుపేట, ఆగస్టు 4 (జనం సాక్షి);** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని సిద్దిపేట?కామారెడ్డి ప్రధాన రహదారిపై నిర్మాణంలో ఉన్న మానేరు వాగు బ్రిడ్జి పనులను తక్షణమే పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు గంట అశోక్, పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ కోటయ్యగారి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమై చాలా కాలం గడిచినా ఇప్పటికీ పూర్తి కాకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎగువ మానేరు ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రహదారి దెబ్బతినే ప్రమాదం ఉందని, దీనివల్ల ప్రభుత్వానికి, ప్రజలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని పేర్కొన్నారు.
బ్రిడ్జి నిర్మాణ పనులపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమీక్ష నిర్వహించి పనులను వేగవంతం చేయాలని వారు కోరారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఈ అంశంపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి నిర్మాణంలో అలసత్వం వహించారని ఆరోపిస్తూ ఎమ్మెల్యే బాధ్యత వహించాలని వారు అన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : కలెక్టర్ బి. సత్యప్రసాద్

◆సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

◆మల్లాపూర్ కేంద్రంలోని లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**మల్లాపూర్,ఆగష్టు 4( జనం సాక్షి)** జిల్లాలోని ప్రజలకు ప్రభుత్వ వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలనీ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి వా.ఖ. సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని, జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో వర్షాకాలం వ్యాధుల పట్ల డెంగ్యూ, వైరల్ ఫీవర్లకు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పాముకాటు, కుక్క కాటు, కోతుల వల్ల ప్రమాదం జరిగితే అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఎక్స్పైర్ అయినటువంటి మెడిసిన్ ఉండకుండా చూసుకోవాలన్నారు. డాక్టర్లను పేషంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలోని



వున్న మంచినీటి సౌకర్యాలను ఎప్పటికప్పుడు నాణ్యతమైన వంట సామాగ్రి మంచి భోజనం అందించాలి ఆదేశించారు. ఈ పరిశీలనలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, జిల్లా వైద్యాధికారి సుజాత, ఎమ్మార్వో, ఎంపిడివో, ఆస్పత్రి సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట గ్రామపంచాయతీ లో ప్రపంచ తల్లీ పాల వారోత్సవాలు

**ఇల్లంతకుంట జులై 04(జనంసాక్షి )** తెలంగాణలో ప్రతి సంవత్సరం ఆగస్టు 1నుండి 7వరకు తల్లీ పాల వారోత్సవాల సందర్బంగా ఐసీడీస్ నిర్వహించిన కార్యక్రమం లో
సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ, తల్లిపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన ఆహారమని అన్నారు. ప్రతి తల్లి పుట్టిన గంటలోపు శిశువుకు తల్లిపాలు అందించాలని, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ద్వారా శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని తెలిపారు. తల్లిపాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని, వాటి ప్రాముఖ్యతను కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమం లో సర్పంచ్ మామిడి రాజు ఉపసర్పంచ్ మూగు రాజు శర్మ వార్డ్ సభ్యులు వైద్యధికారి డాక్టర్ జీవన జ్యోతి, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది ఆశ వర్కర్లు,పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీలో స్పోర్ట్స్ కోటా సీటు సాధించిన ప్రసన్న లక్ష్మికి మంత్రి పొన్నం అభినందనలు

కరీంనగర్ కల్చరల్ ఆగస్టు 4 ( జనం సాక్షి ) జాతీయ స్థాయి యోగా ప్రతిభతో బాసర ట్రిపుల్ ఐటీలో స్పోర్ట్స్ కోటా ద్వారా ప్రవేశం పొందిన కరీంనగర్‌కు చెందిన ప్రసన్న లక్ష్మిని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో తెలంగాణ, కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ ప్రతినిధులు మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి మాట్లాడుతూ, మంత్రి ఆదేశాలతో కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన యోగా హాల్‌లో శిక్షణ పొందిన ఐదుగురు విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. వారిలో ప్రసన్న లక్ష్మి సాధించిన జాతీయ స్థాయి యోగా సర్టిఫికెట్ ఆధారంగా బాసర ట్రిపుల్ ఐటీలో స్పోర్ట్స్ కోటా సీటు లభించిందని వివరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసన్న లక్ష్మిని శాలువాతో సత్కరించి అభినందిస్తూ, ఆమె మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే ఆమె స్ఫూర్తితో కరీంనగర్ క్రీడా పాఠశాల నుంచి మరింత మంది విద్యార్థులు స్పోర్ట్స్ కోటా ద్వారా ఉన్నత విద్యా అవకాశాలు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ గుగులోతు అశోక్ కుమార్, యోగా కోచ్ వి. కిష్టయ్య, జిమ్నాస్టిక్ కోచ్ గణేష్, పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పేకాట రాయుల్ల అరెస్ట్

కథలాపూర్, ఆగస్టు 4(జనంసాక్షి)

కథలాపూర్ మండలంలోని తండ్రియల గ్రామంలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పట్టుకొని పంచనామా నిర్వహించి వారి వద్ద నుండి 7115/- రూపాయలు మరియు 6 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కథలాపూర్ ఎస్సై రవి కిరణ్ తెలియజేయడం జరిగింది.

## పేకాట ఆడుతున్న వారిపై కేసు నమోదు

పెద్ద కొడపగల్ ఆగస్టు 04 (జనంసాక్షి):

పెద్ద కొడపగల్ మండలంలోని వడ్లం గ్రామంలో మంగళవారం రాత్రి పేకాట స్థావరంపై దాడి నిర్వహించినట్లు ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట స్థావరానికి వెళ్లగా నలుగురు వ్యక్తులు 52 పేకాట కార్డులతో పందెం ఆడుతున్నారని, వారి వద్ద నుంచి 3,260 రూపాయల నగదు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పేకాట ఆడితే ఉపేక్షించేది లేదని, పేకాట వల్ల కుటుంబం రోడ్డున పడే అవకాశం ఉందని తెలిపారు. పేకాట ఆడుతున్నట్టు తెలిస్తే సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



సిపిఎం టౌన్ పార్టీ ఆధ్వర్యంలో

# ప్రభుత్వ పాఠశాలల సందర్శన

**ప్రభుత్వ బడులకు మెయింటనెన్స్ బడ్జెట్ పెంచాలి**

**బాయ్స్ హైస్కూల్ కి ఆడిటోరియం నిర్మించాలి**

**పాఠశాలలో ఖాళీగా ఉన్న అటెండర్ పోస్టులను భర్తీ చేయాలి**

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్**

జమ్మికుంట,ఆగస్టు 04 (జనం సాక్షి):

సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపు మేరకు జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం సిపిఎం టౌన్ కార్యదర్శి దండి గారి సతీష్ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ నాయకులు బాయ్స్ హై స్కూల్,గర్ల్స్ హై స్కూల్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా కొప్పుల శంకర్,దండి గారి సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఉచిత విద్య అందించడం వల్ల పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి చేరుకునే అవకాశం కలుగుతుందని అన్నారు.అలాగే ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేసి తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని విమర్శించారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం కఠినమైన చట్టాలు తీసుకురావాలని విద్య అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వడ్లూరి కిషోర్,కన్నం సదానందం,గడ్డం శోభన్, సిపిఎం నాయకులు తాటికంటి రంజిత్ కుమార్, తుర్పాటి నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


# వర్షాకాల వ్యాధుల నివారణకు ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు

**వాటర్ ట్యాంకుల శుభ్రత.. బ్లీచింగ్ పౌడర్ చల్లిన సిబ్బంది..**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ మెంగని సమత తిరుపతి సూచన..**

ముత్తారం, ఆగస్టు 04 (జనంసాక్షి):

ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో ఇటీవల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.గ్రామ సర్పంచ్ మెంగని సమత?తిరుపతి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామంలోని తాగునీటి వాటర్ ట్యాంకులను పూర్తిగా శుభ్రపరిచి, వాటిలో బ్లీచింగ్ పౌడర్ చల్లి నీటి పరిశుభ్రతను మెరుగుపరిచారు.వర్షాకాలంలో కలుషిత నీటి వల్ల వ్యాధులు వ్యాపించే అవకాశం ఉండటంతో గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా గ్రామంలోని నీటి వనరుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మెంగని సమత?తిరుపతి మాట్లాడుతూ, ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో వర్షపు నీరు, మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని కోరారు.తాగునీటిని తప్పనిసరిగా పరిశుభ్రంగా వినియోగించాలని, జ్వరాలు, విరేచనాలు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు.గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలు కూడా పరిశుభ్రత పాటిస్తూ గ్రామ పంచాయతీ చేపడుతున్న కార్యక్రమాలకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.






**కాషాయాన్ని వదిలి గులాబీ కండువా కప్పుకున్న సర్పంచులు**

**ఇల్లందకుంట మండలంలో బిజెపికి భారీ షాక్**

**కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరిన ప్రజా ప్రతినిధులు**

ఇల్లందకుంట, ఆగస్టు 4 (జనం సాక్షి)

హుజూరాబాద్ నియోజకవర్గం లోని ఇల్లంతకుంట మండలం లో బీజేపీకి పార్టీ కి మాజీమంత్రి మల్కాజిగిరి ఎంపీ బిజెపి నేత ఈటల రాజేందర్ కు భారీ షాక్ తగిలింది. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి గుర్తుపై ఈటెల మద్దతుతో గెలుపొందిన ముగ్గురు సర్పంచులు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకున్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఇల్లంతకుంట మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు బీఆర్ఎస్ పార్టీ వైపు అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్ లో నందినగర్ నివాసం లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో సిరిసేడు సర్పంచ్ కుమార్ -శ్యామల వంతడుపుల సర్పంచ్ రాజేష్ -మాధవి టేకుర్తి సర్పంచ్ శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధి, సంక్షేమం ప్రజల మనసుల్లో ఇప్పటికీ చెక్కుచెదరలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బీజేపీ కూడా ప్రజా సమస్యలను పట్టించుకోకుండా రాజకీయాలకే పరిమితమైందని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మాజీ ఎంపీపీ వెంకటేష్ పాల్గొన్నారు.


# జీతాలు లేక విలవిల్లాడుతున్న కంప్యూటర్ ఆపరేటర్లు

**ఐదు నుంచి ఆరు నెలలుగా వేతనాలు బకాయి.. కార్యాలయానికి రావడానికే పెట్రోల్ ఖర్చు భారమంటున్న సిబ్బంది**

**పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్న ఉద్యోగులు**

ముత్తారం, ఆగస్టు 04 (జనంసాక్షి):

ముత్తారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) కార్యాలయంలో పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది గత ఐదు నుంచి ఆరు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ సేవలను నిరంతరాయంగా అందిస్తున్నప్పటికీ నెలల తరబడి జీతాలు నిలిచిపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతిరోజూ కార్యాలయానికి హాజరై విధులను నిర్వర్తిస్తున్నప్పటికీ వేతనాలు అందక అప్పులు చేసి జీవనం సాగించాల్సి వస్తోందని కంప్యూటర్ ఆపరేటర్లు వాపోతున్నారు. చిన్నచిన్న అవసరాల కోసం కూడా ఇతరుల వద్ద అప్పు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, నెలల తరబడి జీతాలు రాక ఆర్థిక పరిస్థితి పూర్తిగా దెబ్బతిన్నదని తెలిపారు. ఉద్యోగానికి రావడానికి అవసరమైన పెట్రోల్ ఖర్చులు కూడా భరించడం కష్టంగా మారిందని సిబ్బంది పేర్కొన్నారు. ప్రయాణ వ్యయాలకు కూడా చేతిలో డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నామని, అయినప్పటికీ ప్రజలకు ఇబ్బంది కలగకుండా విధులకు హాజరవుతున్నామని చెప్పారు. ప్రభుత్వ పనులు ఆగిపోకుండా బాధ్యతాయుతంగా పనిచేస్తున్నా తమ కష్టాలను పట్టించుకునే వారు లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.మండల పరిధిలోని గ్రామ పంచాయతీలకు సంబంధించిన పలు ఆన్‌లైన్ సేవలు, పరిపాలనా కార్యక్రమాలు, నివేదికల తయారీ, ప్రభుత్వ పథకాల అమలు వంటి కీలక బాధ్యతలను కంప్యూటర్ ఆపరేటర్లే నిర్వహిస్తున్నారని సిబ్బంది గుర్తు చేస్తున్నారు. ఇంతటి బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు నెలల తరబడి వేతనాలు అందకపోవడం వారి కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని తెలిపారు.జీతాలు లేకపోవడంతో ఇంటి అద్దెలు, పిల్లల విద్యా ఖర్చులు, వైద్య అవసరాలు, నిత్యావసరాల కొనుగోలు వంటి ఖర్చులను భరించడం కష్టసాధ్యంగా మారిందని వారు పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల అవసరాలు తీర్చేందుకు ప్రైవేట్ అప్పులు చేయాల్సి వస్తోందని, అప్పుల భారం రోజురోజుకూ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఐదు నుంచి ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేసి తమ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని కంప్యూటర్ ఆపరేటర్లు ప్రభుత్వాన్ని, సంబంధిత ఉన్నతాధికారులను కోరుతున్నారు. ఇకపై ప్రతి నెలా సకాలంలో జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.సకాలంలో వేతనాలు చెల్లిస్తేనే ఉద్యోగులు మరింత సమర్థవంతంగా ప్రజలకు సేవలు అందించగలరని, తమ సమస్యను ప్రభుత్వం అత్యవసరంగా పరిగణించి వెంటనే పరిష్కరించాలని కంప్యూటర్ ఆపరేటర్లు కోరుతున్నారు.



# జిల్లాలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

**◆ఎల్లారెడ్డిపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నార్కోటిక్ జాగిలంతో తనిఖీలు**

**◆డ్రగ్స్, గంజాయి, క్రయ, విక్రయాల సమాచారం పోలీస్ వారికి అందించాలి**

**ఎల్లారెడ్డిపేట, ఆగష్టు 04, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం జిల్లా ఎస్పి మహేష్ బి.గితే ఆదేశాల మేరకు ఆర్.ఐ(అడ్మిన్) ఆధ్వర్యంలో నార్కోటిక్ జాగిలం సహాయంతో ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు కిరాణా షాప్, పాన్ షాప్స్, బస్టాండ్, విద్యాసంస్థల పరిసరప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, క్రయ, విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడతోందని తెలిపారు. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాన్ షాపులు, కిరాణా దుకాణాలు, బస్టాండ్‌లు వంటి ప్రజా రద్ది ప్రాంతాలు, విద్యాసంస్థల పరిసరాల్లో నార్కోటిక్ జాగిలాల సహాయంతో తరచూ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని పేర్కొంటూ, వాటి దుష్పరిణామాలపై ప్రజలు, విద్యార్థులు, యువతలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ లేదా గంజాయి విక్రయం, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా తెలంగాణ ఈగల్ ఫోర్స్ హెల్ప్‌లైన్ 8712671111కు లేదా సమీప పోలీస్ అధికారులకు తెలియజేయాలని కోరారు.



సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.



## మంచరామి లోబెల్ట్ షాపులు నిలిపివేయాలని నోటీసులు జారీ

**సుల్తానాబాద్,ఆగస్టు 04(జనంసాక్షి) :** మండలంలోని మంచారా మీ గ్రామంలో నిర్వహిస్తున్న బెల్ట్ షాపును నిలిపివేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేష్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.మండలంలోని మంచిరామీ గ్రామంలో నిర్వహిస్తున్న బెల్ట్ షాపుల నిర్వాహకులకు నోటీసు సంఖ్య: 01/2026 4 జులై 26న పలువురికి నోటీసులు అందించామని. గ్రామ పంచాయతి పరిధిలో బెల్ట్ షాప్ ను చట్ట విరుద్ధంగా నిర్వహిస్తున్నారని పంచాయతీ దృష్టికి రావడంతో సర్పంచ్ ఉప్పు లక్ష్మీ ఆధ్వర్యంలో పాలకవర్గం గ్రామంలో ఎలాంటి బెల్ట్ షాపు లను నిర్వహించవద్దని తేది 16,న సాధారణ గ్రామ పంచాయతీ సమావేశంలో తీర్మానించారని తెలిపారు. సదరు నిర్వాహకులు ఈ నోటీసు అందిన తక్షణమే గ్రామంలో ఎలాంటి బెల్ట్ షాప్‌ల ను నిర్వహించకూడదన్నారు. నిర్వహిస్తే చట్ట విరుద్ధంగా భావించి తెలంగాణ పంచాయతీ రాజ్ 2018 చట్టం ప్రకారం, బి ఎన్ ఎస్ సెక్షన్ 270, రాష్ట్ర ఎక్సైజ్ ఆక్ట్ సెక్షన్ 34 ప్రకారం పోలీసుల సహాయంతో క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ తగు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తగు చర్యల కై ఎక్సైజ్ పోలీస్,ఎస్.ఐ. మండల పంచాయతీ అధికారీ,సుల్తానాబాద్ కి సమాచారం అందించనున్నట్లు తెలిపారు.

## సింగరేణికి మణుగూరు డిప్ సైడ్ కోల్ బ్లాక్ దక్కడం చారిత్రాత్మక విజయం..

**- బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమారస్వామి..**

గోదావరిఖని, జనంసాక్షి :



సింగరేణి సంస్థకు మణుగూరు పీకే ఓసీ డిప్ సైడ్ కోల్ బ్లాక్ వేలం ద్వారా కేటాయించడం తెలంగాణ పారిశ్రామికాభివృద్ధి, మణుగూరు ఏరియా, సింగరేణి సంస్థ భవిష్యత్తు,వేలాది మంది కార్మికుల ఉపాధి భద్రతకు చారిత్రాత్మక విజయమని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్-బీఎంఎస్) ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమారస్వామి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు సింగరేణికే దక్కేలా భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) నిరంతరం పోరాడిందని,అలాగే జాతీయ (బిఎంఎస్) కోల్ సెక్టార్ ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి కృషి ఫలితంగా కార్మికుల ఆకాంక్షలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి,ఈ అంశంపై పలుమార్లు వినతిపత్రాలు సమర్పించడంతో పాటు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ని ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు.అలాగే సింగరేణి సంస్థకు మరో కోల్ బ్లాక్‌ను కేటాయించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజలు, సింగరేణి కార్మికుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.సింగరేణి ప్రయోజనాల పరిరక్షణలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని, భవిష్యత్తులో కూడా సంస్థ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## సెప్టెంబర్ 1 ధర్నా విజయవంతం చేయండి..

**- పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్..**

గోదావరిఖని, జనంసాక్షి :

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ప్రధానంగా సీపీఎస్ రద్దు, పీఆర్‌సీ అమలు కోరుతూ హైదరాబాద్‌లో నిర్వహించబోయే ధర్నా కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని శ్రీనివాస్ కోరారు.అదేవిధంగా పెండింగ్ సమస్యల విషయంలో రాష్ట్ర శాఖ, ఎమ్మెల్సీ సహకారంతో పెద్దపల్లి జిల్లా శాఖ పరిష్కారం దిశగా కృషి చేస్తుందని శ్రీనివాస్ పేర్కొన్నారు.మంగళవారం పాలకుర్తి మండలంలోని పలు పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా పలు పాఠశాలలు సందర్శించి వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు.మండల శాఖ అధ్యక్షులు దొమ్మటి రాజేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీరాముల రాజయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముడుతనపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




## కంప్యూటర్ గ్రాఫిక్ డిజైన్ వృత్తి శిక్షణ కోర్సులు ప్రారంభం..

**సింగరేణి జనరల్ మేనేజర్ లలిత్‌కుమార్..**

గోదావరిఖని, జనంసాక్షి :

రామగుండం ఏరియా-1 తిలక్‌నగర్‌లో ఉన్న సింగరేణి స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో కంప్యూటర్ గ్రాఫిక్ డిజైన్..వృత్తి నైపుణ్య శిక్షణ కోర్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రామగుండం ఏరియా-1జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణా కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ యువత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవడం అత్యంత అవసరమని అన్నారు.ఎంఎస్ఎంఈ-డీఎఫ్ఓఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇటువంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధితో పాటు వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు.ఈ కార్యక్రమం యువతలో నైపుణ్యాభివృద్ధికి దోహదపడుతూ, భవిష్యత్తులో మెరుగైన ఉపాధి అవకాశాలను అందించడంలో కీలకపాత్ర పోషిస్తుందని జియం తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఎంఎస్ఎంఈ,హైదరాబాద్ ఆధ్వర్యంలో సింగరేణి స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో బ్యాచ్‌కు 30 మంది చొప్పున 90 మందికి 45రోజుల శిక్షణ ఉంటుందని, 3విడుతలుగా ఈ కోర్సు నిర్వహించబడుతుందని,శిక్షణ పూర్తిచేసిన అభ్యర్థులకు ఆధునిక కంప్యూటర్ పరిజ్ఞానం,గ్రాఫిక్ డిజైనింగ్,డిజిటల్ డిజైన్ తదితర అంశాలలో ప్రాక్టికల్ శిక్షణతో పాటు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ఓటు జియం చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, జీవీటీసీ మేనేజర్ మాధవరెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్‌కుమార్, ఎంఎస్ఎంఈ జాయింట్ డైరెక్టర్ దశరధ్, ఎంఎస్ఎంఈ ఆర్గనైజర్ ఖాన్, శిక్షణా కేంద్రం అధ్యాపకులు, సిబ్బంది, శిక్షణ పొందుతున్న అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు

ఎల్లారెడ్డిపేట, ఆగష్టు 04, (జనంసాక్షి) :

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక, గ్రామ పంచాయితీ కార్యదర్శి, వార్డు సభ్యులు లింగాపురం ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి ఒగ్గు బాలరాజు యాదవ్, అంగన్వాడీ టీచర్, ఎఎన్ఎమ్‌లు, ఆశావర్కర్లు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## ఆర్‌జీ-1 నర్సరీ మహిళా కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి..

**- జీఎం కార్యాలయం ముందు ధర్నా..**

గోదావరిఖని, జనంసాక్షి :

సింగరేణి ఆర్జీ-1 పరిధిలోని నర్సరీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల రోజువారీ పనులను నిలుపుదల చేయకుండా వారికి తక్షణమే ఉద్యోగ భద్రత, సీఎంపీఎఫ్ (సీఎంపీఎఫ్), బోనస్,ఉచిత ఆసుపత్రి సౌకర్యాలు కల్పించి వారి కుటుంబాలను కాపాడాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం ఆర్జీ-1 నర్సరీ మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ ఆర్‌జీ-వన్ జిఎం ఆఫీస్ ముందు కార్మికుల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు శనగల శ్రీనివాస్, తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ మాట్లాడుతూ గత 39 సంవత్సరాలుగా 26 మంది కార్మికులు నర్సరీలో కాంట్రాక్ట్ పద్ధతిలో శ్రమిస్తున్నారన్నారు.ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని పాములు, తేళ్ల మధ్య నిరంతరం కష్టపడుతూ దాదాపు 12 లక్షల విత్తనాల చెట్లను నాటారని పేర్కొన్నారు.వాటికి ఎరువులు వేయడం, వాటరింగ్, షిఫ్టింగ్, లోడింగ్, అన్‌లోడింగ్ వంటి కఠినమైన పనులు చేస్తూ అతి తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు.నర్సరీ టెండర్ గడువు ముగిసి ఐదు నెలలు కావస్తున్నా,గత మూడు నెలల నుండి కార్మికులకు పనుల కేటాయింపులో అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం దుర్మార్గమని తెలిపారు.టెండర్లతో సంబంధం లేకుండా,గత సంవత్సరం తరహాలోనే ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులందరికీ ఐడీ డిపార్ట్‌మెంట్ నుండి మస్టర్లు తీసుకొని పనులు కల్పించకుండా కార్మికులు ఇక్కడ ఉండగా, ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌లోని భూపాలపల్లి, ఆర్జి-2 విజిలెన్స్ విభాగంలో దొరికిన అవినీతి అధికారి కరుణ తొత్తు సంఘాల నాయకులతో చేతులు కలిపి లక్షల రూపాయలు తీసుకుంటూ ఏకపక్ష నిర్ణయాలు చేస్తున్నారన్నారు.వేరే విభాగాల (పార్కుల) నుండి మనుషులను తీసుకువచ్చి కార్మికుల మధ్య గొడవలు సృష్టిస్తూ, బెదిరిస్తూ, ఇక్కడ పనులు చేయించే విధానాలు మానుకోకపోతే కార్మికుల చేతుల్లో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని తెలియజేశారు.వెంటనే ఈ ఫారెస్ట్ అధికారిని ఇక్కడినుండి బదిలీ చేయాలని,ఎన్నో ఏళ్లుగా సింగరేణి నర్సరీ సంస్థను నమ్ముకున్న ఈ పేద మహిళ కార్మికుల పొట్ట కొట్టకుండా కార్మికుల రోజువారీ పనులకు ఎలాంటి ఆటంకం కలిగించకుండా,ప్రతిరోజూ పని కల్పించాలన్నారు.ఆర్‌జీ-1జిఎం స్పందించి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నర్సరీ కార్మికులు నరహరి పద్మ, చెర్ల రాజేశ్వరి, మాదాసి వనమాల, మాదాసి లక్ష్మి, పోగుల లక్ష్మి, అనపురం శారద, ఈశ్వరి, మినుము సుజాత,గాధం లక్ష్మి,కన్నూరు రాజేశ్వరి, ఆడెపు లక్ష్మి,రాజమణి, ఓదమ్మ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.